Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 202 విశాఖపట్నం, 24 మే 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

అనకాపల్లిలో అగ్రి ఇంక్యుబేషన్ సెంటర్

ఈనెల 25న శంకుస్థాపన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన ఆవిష్కరణల దృష్ట్యా అనకాపల్లి కేంద్రంగా స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో అగ్రి ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి. వి. సత్యవతి పేర్కొన్నారు. స్థానిక వివేకానంద నగర్ లో ఉన్న ఎంపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఇది కాకుండా అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విష్ణువర్ధన్ రెడ్డి మరో 30 లక్షల రూపాయలు యూనివర్సిటీ నిధులనుండి అందించి సహకరించారని అన్నారు. ఈ అభివృద్ధితో రైతుల ఆదాయం పెంపుతో పాటు ఎగుమతులను పెరుగుదలకు ఉద్దేశించిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకంలో భాగంగా పంట ఉత్పత్తులను నిర్దేశించడం

(మిగతా 2లో)

ఆస్ట్రేలియా ప్రజలకు మోదీ కితాబు

ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ సిడ్నీలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆస్ట్రేలియాకు మళ్లీ వస్తానని 2014లోనే మీకు వాగ్దానం చేశాను... మళ్లీ ఆస్ట్రేలియాకు వచ్చి నా వాగ్దానం నిలబెట్టుకున్నా అని వెల్లడించారు.

ఒకప్పుడు భారత్-ఆస్ట్రేలియా బంధాన్ని మూడు 'సీ'లు నిర్వచించేవని, అవి కామన్వెల్త్, క్రికెట్, కర్రీ అని వివరించారు. ఇప్పుడది '3డీ' గా మారిందని అన్నారు. '3డీ' అంటే డెమొక్రసీ, డయాస్పొరా, దోస్తీ అని అభివర్ణించారు. అంతేకాదు, భారత్, ఆస్ట్రేలియా దేశాలను యోగా, సినిమాలు కూడా కలిపి ఉంచుతాయని వివరించారు. ఆస్ట్రేలియా ప్రజలు మంచివారు, విశాల హృదయులు అని ప్రధాని మోదీ కొనియాడారు.

"భారతీయులను ఆస్ట్రేలియా ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఆస్ట్రేలియాలో భారతీయ భాషలన్నీ వినిపిస్తాయి. ఆస్ట్రేలియాలో అనేక ప్రాంతాలు భారతీయులకు ప్రత్యేకమైనవి. ముఖ్యమైన భారతీయ వంటకాలన్నీ ఆస్ట్రేలియాలో లభిస్తాయి. సిడ్నీలోని ప్రపంచ ప్రఖ్యాత ఓపెరా హౌస్ పై భారత జెండా కనిపించడం సంతోషంగా ఉంది. ఆస్ట్రేలియా స్థాయిలో భారత్ కూడా త్వరగా అభివృద్ధిని అందుకోవాలి. మొబైల్ వినియోగంలో భారత్ నెంబర్ వన్ గా ఉంది. ఏస్ చెక్ రంగంలోనూ భారతదేశమే అగ్రగామి. పాల ఉత్పత్తి రంగంలోనూ భారత్ కు తిరుగులేదు" అని వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు

ఏపీలో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలతో ప్రభుత్వం జీవో నెంబర్ 47 జారీ చేసింది. ఈ నెల 31వ తేదీ నాటికి ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకొని బదిలీలు చేపట్టాలని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. టీచర్ల రిక్వెస్ట్..అడ్మినిస్ట్రేషన్ కారణాలతో బదిలీలకు అవకాశం కల్పించారు. 2023 ఏప్రిల్ నాటికి 5 ఏళ్లు పూర్తి చేసుకున్న వాళ్లందరూ బదిలీలకు అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించింది.

తాజా మార్గదర్శకాలు: ప్రభుత్వం విడుదల చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం మే 31, 2025 లేదా అంతకంటే ముందే ఉద్యోగ విరమణ చేసిన వారికి అభ్యర్థన మేరకు బదిలీలు చేపట్టనుంది. 2022-23 విద్యా సంవత్సరం నాటికి ఒకే చోట అయిదేళ్ల సర్వీసు పూర్తి చేసిన గ్రేడ్ -2 ప్రధానోపాధ్యాయులు..ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఇతర ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కానున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఏ మేనేజ్ మెంట్ సర్వీసులో కొనసాగుతున్నారో ఆ విభాగంలోనే బదిలీ అయ్యేలా మార్గదర్శకాల్లో స్పష్టత ఇచ్చారు. టీచర్ల బదిలీలకు ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపింది. అదేవిధంగా వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది.

జూన్ 1 లోగా పూర్తి : పాఠశాల విద్యా శాఖ బదిలీలు ప్రక్రియ పూర్తి చేయనుంది. దరఖాస్తు ప్రక్రియ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, వెబ్ అప్షన్లకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ షెడ్యూ ప్రకటిస్తారని పేర్కొంది. 2022 జూన్‌లో చివరిగా ఉద్యోగుల బదిలీ చేపట్టింది ఏపీ ప్రభుత్వం. ఉద్యోగుల బదిలీలకు కొంత కాలం పాటు నిషేధాన్ని సడలించారు. 2021

(మిగతా 2లో)

తల్లికి బాగోలేకపోతే డ్రామాలంటారా? : సజ్జల

ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో ఓ వర్గం మీడియా తప్పుడు ప్రచారం చేస్తుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో అనవసర కథనాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో ఓ వర్గం మీడియా తప్పుడు ప్రచారం చేస్తుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన వైఎస్ అవినాష్ రెడ్డి విషయంలో అనవసర కథనాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. 'అవినాష్ రెడ్డి ఇప్పటి వరకూ ఆరేడు సార్లు విచారణకు వెళ్లారు. ముందు నుండి సీబీఐ విచారణ కు సహకరిస్తున్నారు. తల్లికి ఆరోగ్యం బాలేదు, తండ్రి జైలు లో ఉన్నాడు కనుక ముందస్తు బెయిల్ కోసం కోర్టుకు వెళ్ళారు. అవినాష్

(మిగతా 2లో)

అశ్రునయనాల మధ్య ముగిసిన శరత్ బాబు అంత్యక్రియలు

సీనియర్ నటుడు శరత్‌బాబు అభిమానుల, కుటుంబ సభ్యుల అశ్రు అంత్యక్రియలు ముగిశాయి. నయనాల మధ్య చెన్నైలో అంత్య క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, సన్నిహితులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కాగా.. శరత్ బాబు మరణం సినీ ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నింపింది. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన శరత్ బాబు కోలుకోలేక మృతి చెందారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసకు చెందిన శరత్ బాబు అసలు పేరు సత్యం బాబు దీక్షితులు. రామరాజ్యం సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయ మైన శరత్ బాబు తెలుగు, తమిళం సహా వివిధ భాషల్లో సుమారు 300కి పైగా సినిమాల్లో నటించారు. పలువురు అగ్ర హీరోల సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్‌లో మెప్పించారు.

నీతి అయోగ్‌పై సీఎం జగన్ సన్నాహక సమావేశం

అమరావతి: న్యూఢిల్లీలో మే 27వ తేదీన జరగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న అంశాలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇందులో సీఎస్ డాక్టర్ కే.ఎస్ జవహర్ రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై ఎల్‌కిష్ణ, వ్యవసాయ, సహకార శాఖల స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృష్ణబాబు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె శ్యామలరావు పాల్గొన్నారు.

వికాస్ భారత్ ఏ 2047, ఎంఎస్ ఎంఈలు, మౌలిక సదుపాయాలు-పెట్టుబడులు, వ్యాపార వర్గాలకు సులభతరమైన విధానాలు, మహిళా సాధికారత, ఆరోగ్యం , పౌష్టికాహారం, నైపుణ్యాభివృద్ధి, గతి శక్తి ఏరియా డెవలప్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పై నీతి ఆయోగ్ పాలక మండలి చర్చించనుంది. నీతి ఆయోగ్ సమావేశంలో వివిధ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధిం చిన ప్రగతిని వివరించడంతోపాటు, కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సహాయాన్ని కోరనుంది.

104 వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, పీహెచ్‌సీలు, విలేజ్ క్లినిక్ మధ్య అనుసంధానం ద్వారా కార్యక్రమం ఎలా విజయవంతంగా సాగుతుంది, ఫ్యామిలీ డాక్టర్, ఎన్‌సీడీఎస్‌ల నియంత్రణ, ఆరోగ్యశ్రీ, ఆస్పత్రుల్లో నాడు%--%నేడు, తల్లులు, పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ, ఆస్పత్రుల్లో సరిపడా సిబ్బంది నియామకం.. తదితర అంశాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చరిత్రాత్మక మార్పులను నీతి ఆయోగ్ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం వివరించనుంది. నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులతో సమీక్ష సందర్భంగా

(మిగతా 2లో)

అవినాశ్ రెడ్డి అరెస్టుకు సుప్రీంకోర్టు సుముఖం

అవినాశ్ రెడ్డి సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. మే 22న పిటిషన్ దాఖలు చేయగా అదే రోజు విచారించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. మే 23న విచారణ జరిపిన సుప్రీంకోర్టు సీబీఐ అరెస్టు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని అవినాష్ న్యాయవాదులకు తెలిపింది.

బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో వెకేషన్ బెంచ్ కు వెళ్లాలంటూ సూచించింది. అవినాష్ రెడ్డి వాదనలు విన్న తరువాత దీనిపై ఉత్తర్వులు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు.. హైకోర్టుకు సూచించింది. ఈ నెల 25న తెలంగాణ హైకోర్ట్ వెకేషన్ బెంచ్లో అవినాష్ పిటిషన్ పై విచారణ జరిపి తీర్పు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

కాగా సుప్రీం కోర్టు ఆదేశాల తర్వాత అవినాష్ విచారణకు హాజరయ్యారా..? అంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇప్పటివరకు సీబీఐ ఎదుట అవినాష్ రెడ్డి ఏడుసార్లు హాజరయ్యారని.. అవినాష్ న్యాయవాది నివేదించారు. అరెస్టు చేసే అవకాశం ఉందా అని సుప్రీం కోర్టు ప్రశ్నించగా.. అరెస్టు చేస్తారనే అనుమానంతోనే సుప్రీంకోర్టు ముందుకు వచ్చామంటూ అవినాష్ న్యాయవాది తెలిపారు. ఆయన తల్లి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని.. తండ్రిని కూడా సీబీఐ అరెస్టు చేసిందని న్యాయవాది సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు.

మరోవైపు మే 15 తర్వాత మూడుసార్లు నోటీసులు జారీ చేసినా అవినాష్ రెడ్డి విచారణకు హాజరు కాలేదని సునీత తరపు న్యాయవాది

(మిగతా 2లో)

ప్రేమ పేరుతో మోసం

ప్రేమ పేరుతో ఆకతాయిల చేష్టలు ఎక్కువైపోతున్నాయి. అమ్మాయి ఒప్పుకోలేదని, దక్కలేదనే కక్షతో దాడులకు పాల్పడుతున్నారు. చివరకు ప్రాణాలు సైతం తీసేందుకు వెనకాడడం లేదు. ఇలాంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా మధ్యప్రదేశ్‌లో ఓ ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. ప్రేమించి, తనను దూరం పెట్టిందన్న కక్షతో యువతి ఇంట్లో కాల్పులకు తెగబడ్డాడు. అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు వదిలాడు. ఈ ఘటన షాజపూర్ జిల్లాలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.

వివరాలు.. 25 ఏళ్ల సుభాష్ ఖరాడి దేవాస్ నగరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. అదే సమయంలో శివాని అనే యువతితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు ప్రేమించుకున్నారు. వీరి పెళ్లికి యువతి ఇంట్లో వాళ్లు ఒప్పుకోకపోవడంతో అతడిని ఆమె దూరం పెట్టింది. అప్పటి నుంచి శివాని, ఆమె కుటుంబ సభ్యులపై సుభాష్ కక్ష పెంచుకున్నాడు.

ఈ క్రమంలో మలిఖేడి గ్రామంలోని యువతి తండ్రి జాకీర్ ఖాన్ ఇంట్లోకి కంట్రీమేడ్ పిస్టోల్‌తో చొరబడ్డాడు. ఇంట్లో శివానీ ,ఆమె తండ్రి, సోదరుడిపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. ఈ దాడిలో తండ్రి

(మిగతా 2లో)

ప్రధాన రహదారులపై ఆక్రమణలను తొలగించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అనకాపల్లి జోన్ 81, 82 వార్డుల పరిధిలోని పెరుగుబజారు, అనకాపల్లి ప్రధాన రహదారి, ఎన్టీఆర్ గ్రౌండ్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనకాపల్లి ప్రధాన రహదారికి అనుకొని అనధికారికంగా ఏర్పాటుచేసిన బడ్డీలు, తోపుడుబండ్లను తొలగించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రధాన రహదారి రోడ్డునకు ఇరువైపులా, మధ్యభాగంలోనూ పారిశుధ్యం పనులు సరిగా నిర్వహించడం లేదని, ఎక్కువగా చెత్త కనిపిస్తుందని, ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికులచే ప్రధాన రహదారులను శుభ్రం చేయాలని ఆదేశించారు.

(మిగతా 2లో)

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం ఉదయం జిల్లా వైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు , ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జిల్లా పరిషత్ హాలు నందు నిర్వహించారు. ఈ సమావేశంలో విద్య , వైద్యం , హౌసింగ్, పంచాయితీ రాజ్, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి పదకం , హౌసింగ్ , వ్యవసాయం , ఆర్డీఎస్ఎల్ , ఐసిడిఎస్ తదితర శాఖల సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో విశాఖ, అనకాపల్లి జాయింట్ కలెక్టర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సేవలు అభినందనీయం:మాజీ మంత్రి కన్నబాబు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జర్నలిస్టుల సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందియమని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. శ్రీ రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈసందర్భంగా నిర్వాహకులను కన్నబాబు కొనియాడారు.చనిపోయిన జర్నలిస్టులను గుర్తుంచుకొని జర్నలిస్టులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామమని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టులో అందరికీ ఆదర్శంగా నిలవాలని కన్నబాబు అన్నారు.కలెక్టరు కార్యాలయానికి విచ్చేసిన కక్షిదారులకు, ఫిర్యాదారులకు, విజ్ఞాపనదారులకు పోలీసు శాఖకు చెందిన పెంకే వెంకబేశ్వరరావు(డీడీ),జర్నలిస్టులు మంగా వెంకట శివరామకృష్ణ,సలీం,ప్రకాష్, చిప్టి తదితర జర్నలిస్టు సోదరులు మజ్జగ అందజేశారు.

భారత దేశ పట్టణ భవిష్యత్తు స్పష్టంగా కనబడుతోంది : హర్దీప్ పూరి

విజయవాడ, (పీఐబీ): గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం, సహజవాయువు శాఖల మంత్రి శ్రీ హర్దీప్ ఎస్ పూరి, స్మార్ట్ సిటీస్ మిషన్ పురోగతి గురించి గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సలహా ,సంప్రదింపుల కమిటీ సభ్యులకు వివరించారు. నగర స్థాయిలో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పి వి) ద్వారా మిషన్ అమలు జరుగుతోందని, ప్రాజెక్టులు పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి వాటిని పర్యవేక్షించడంలో ఈ మిషన్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఈ 100 స్మార్ట్ సిటీలలో అభివృద్ధి చెందుతున్న అవిష్కరణల నుండి భారతదేశ పట్టణ భవిష్యత్తు స్పష్టంగా కనబడుతోందని మంత్రి అన్నారు.

2015 జూన్ 25న ప్రారంభించిన స్మార్ట్ సిటీస్ మిషన్ 'స్మార్ట్ సొల్యూషన్స్' అన్వయింపు ద్వారా తమ పౌరులకు ప్రధాన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన , సుస్థిరమైన పర్యావరణం, గౌరవప్రదమైన జీవన నాణ్యతను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయడానికి రెండు దశల పోటీ ద్వారా ఎంపికైన 100 నగరాలు సంతృప్తికరమైన పురోగతిని కనబరుస్తున్నాయి.

గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నేతృత్వంలోని అపెక్స్ కమిటీ పర్యవేక్షించే స్మార్ట్ సిటీస్ మిషన్ రియల్ టైమ్ జియోగ్రాఫికల్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జిఎంఐఎస్) ద్వారా ప్రాజెక్టుల అమలు స్థితిని క్రమం తప్పకుండా నివేదిస్తుంది.

ఎస్ సి ఎమ్ స్టేట్ మెంట్ , మార్గదర్శకాల ప్రకారం, వివిధ భాగస్వాముల మధ్య సంహాలు ,సహకారాన్ని ప్రారంభించడానికి నగర స్థాయిలో స్మార్ట్ సిటీ అడ్వైజరీ ఫోరం (ఎస్ సిఎఎఫ్) ఏర్పాటు అయింది. ఇందులో పార్లమెంటు సభ్యులు, శాసన సభ సభ్యులు, మేయర్, జిల్లా కలెక్టర్, స్థానిక యువత, సాంకేతిక నిపుణులు, ఇతర భాగస్వాములు మొదలైనవారు ఉంటారు. మొత్తం 100 స్మార్ట్ సిటీలు తమ ఎస్ సిఎఎఫ్ లను ఏర్పాటు చేశాయి. ఇప్పటి వరకు స్మార్ట్ సిటీస్ 756 ఎస్ సి ఏ ఎఫ్ సమావేశాలను నిర్వహించింది. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన హైపవర్ స్టీరింగ్ కమిటీ (హెచ్ పీఎస్ సీ)ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, బోర్డు ఆఫ్ స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)లోని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నామినీ డైరెక్టర్లు ఆయా నగరాల్లో పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఇంకా, వివిధ స్థాయిలో నగరాల పనితీరును అంచనా వేయడానికి , మెరుగుదల కోసం వాటిని అందించడానికి.రాష్ట్రాలు / స్మార్ట్ సిటీలతో వీడియో కాన్ఫరెన్స్ లు, సమీక్షా సమావేశాలు, క్షేత్ర సందర్శనలు, ప్రాంతీయ వర్క్ షాప్ లు మొదలైన వాటి ద్వారా మంత్రిత్వ శాఖ క్రమం తప్పకుండా సంభాషిస్తుంది.

స్మార్ట్ సిటీస్ మిషన్ వ్యూహం

మండోవి రివర్ ఫ్రంట్ ప్రొమెనేడ్', 'ఫుడ్ మిటిగేషన్ వర్క్స్', గోవాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ తో సహా వివిధ ప్రాజెక్టు సైట్ లను కమిటీ సందర్శించి, 2023 మే 1 నాటికి ప్రస్తుత స్థితి , పురోగతిపై చర్చించింది, ఇందులో మిషన్ లో రూ.1.8 లక్షల కోట్ల విలువైన 7,800 ప్రాజెక్టులు ఉన్నాయని, వీటిలో 5,700ం ప్రాజెక్టులు (సంఖ్య ప్రకారం 73%) రూ.1.1 లక్షల కోట్ల విలువైనవి (73% విలువ ప్రకారం) పూర్తయ్యాయని వివరించారు. మిగిలిన ప్రాజెక్టులన్నీ 2024 జూన్ 30 నాటికి పూర్తవుతాయి. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద 2023 మే 1 వరకు రూ.38,400 కోట్లు విడుదల చేశామని, అందులో రూ.35,261 కోట్లు వినియోగించామని సమావేశంలో వివరించారు.

గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి శ్రీ హర్దీప్ ఎస్ పూరి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిశోర్, వివిధ రాష్ట్రాల పార్లమెంటు సభ్యులు శ్రీ/ శ్రీమతి ఎంపీపీ సత్యనారాయణ, ఏకేపీ చిన్నాబ్, రమేష్ బిధురి, సంజయ్ కాకా పాటిల్, అబీర్ రంజన్ బిశ్వాస్, కల్పన సైనీ, వందనా చౌహాన్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కు, చెందిన ఇతర సీనియర్ అధికారులు ఈ పార్లమెంటరీ సలహా సంఘ సమావేశానికి హాజరయ్యారు. శ్రీమతి శాలిని అగర్వాల్, కమిషనర్, సూరత్‌బీ ఇండోర్ స్మార్ట్ సిటీ సీఈఓ దివ్యాంక్ సింగ్‌బీ ఎం.ప్రతాప్, సి ఇ ఒ , కోయంబత్తూర్ స్మార్ట్ సిటీ బీ అగ్రా స్మార్ట్ సిటీ సిఇఒ శ్రీ అంకిత్ ఖండేల్వాల్ తదితరులు ఆయా నగరాల్లో అవలంబించిన ఉత్తమ విధానాలపై అవగాహనతో కూడిన ప్రజెంటేషన్లు ఇచ్చారు.

మొత్తం 100 స్మార్ట్ సిటీల్లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను (ఐసిసిసి) విజయవంతంగా మోహరించడంలో మిషన్ మార్గదర్శక ప్రయత్నాన్ని సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిశోర్ ప్రశంసించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ఐసిసిలు మెరుగైన పరిస్థితుల అవగాహనను పెంపొందిస్తాయి .పట్టణ విధులలో పౌర అధికారులకు రోజువారీ పని / సమస్యలు / అత్యవసరాలను వివరణాత్మక ఎస్ఓపిల ద్వారా నిర్వహించడానికి ఏకీకృత విజువలైజేషన్ ను అందిస్తాయి" అని ఆయన అన్నారు.

ఈ స్మార్ట్ సిటీలకు ఐసిసిలు నాడీ కేంద్రాలుగా మారాయని, పట్టణ నిర్వహణను బలోపేతం చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నాయని కూడా ఆయన అన్నారు.

శ్రీమతి కల్పనా సైనీ స్మార్ట్ సిటీస్ మిషన్ కు మరిన్ని జోడింపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారుబీ శ్రీమతి వందనా చౌహాన్ కోవిడ్-19 ,ఇతర సంక్లిష్ట సమయంలో మహమ్మారిని సమర్థవంతంగా నిర్వహించడానికి ఐసిసిసి వాటి పనితీరును ప్రశంసించారుబీ ఈ నగరాల్లో చలనశీలత, నీరు, వ్యర్థాల నిర్వహణ వంటి కీలక రంగాల్లో నైపుణ్యం సృష్టించాలని అవసరాన్ని శ్రీ ఎకెపి చిన్ రాజ్ నొక్కి చెప్పారు.బీ ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్, క్లైమేట్ స్మార్ట్ సిటీస్ వంటి మార్గదర్శకాలతో స్మార్ట్ సిటీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని రమేశ్ బిధురి ప్రశంసించారు.

ఇంకా, ఫలితం-ఆధారిత పనులను ప్రోత్సహించడానికి, ఆదర్శప్రాయమైన కీలకమైన కార్యక్రమాలను విస్తరించడానికి ఈ మిషన్ కు విస్తృతమైన ప్రచార ప్రయత్నాల అవసరాన్ని ఆయన వివరించారు.

స్మార్ట్ సిటీస్ మిషన్ అమలు పట్టణాభివృద్ధి రంగంలో ఒక కొత్త శకానికి నాంది పలికింది, ఈ రంగాన్ని సంస్కరించడానికి, మెరుగైన ఆర్థిక ప్రమాణాలు, స్మార్ట్ గవర్నెన్స్, వాతావరణ-సున్నితమైన సుస్థిర వాతావరణం, శక్తివంతమైన బహిరంగ ప్రదేశాలు, డిజిటల్ ప్రాప్యత , ఆరోగ్యం - పరిశుభ్రత, త్వరా నగరాల (ఫేమ్ వర్క్ ను బలోపేతం చేస్తుంది. భారత ప్రభుత్వ గృహనిర్మాణ ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పౌరుల సేవలో సులభతర జీవన సూచికను పెంచడానికి కట్టుబడి ఉంది.

రూ.1,80,000 కోట్ల ప్రాజెక్టు పరిమాణంతో అభివృద్ధి చెందుతున్న ఈ మిషన్ కింద ఉన్న ప్రాజెక్టులు అమృత్ కాల్ దిశగా భారత్ ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

(మొదటి పేజీ తరువాయిలు)

అనకాపల్లిలో అగ్రి ఇంక్యుబేషన్ సెంటర్

జరుగుతుందన్నారు. ఈ పథకంలో భాగంగా క్లస్టర్ విధానం ద్వారా దేశవ్యాప్తంగా పలు జిల్లాల్లో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో జిల్లాల వారీగా పంటలు సాగును నిర్ణయించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాను ఒక యూనిట్ గా తీసుకొని బెల్లం ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా ఏపిఎఫ్ఎం ఈ పథకం కింద సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. చెరుకు పంటకు సరైన గిట్టుబాటు రాని ప్రస్తుత తరుణంలో చెరుకు రైతులు నష్టపోకుండా, చెరుకు పంట విస్తీర్ణం తగ్గిపోకుండా ఉండేలా చెరుకు రైతుల ప్రయోజనార్థం బెల్లం ఉత్పత్తులకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించే దిశగా ఆర్ఏఆర్ఇస్ కు అనుబంధంగా ఈ ఇంక్యుబేషన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు తమ స్వ జనాత్మకతను నిరూపించుకునేందుకు అనకాపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ మరో వేదికగా మారుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో ఇళ్కడ ఏర్పాటు చేస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్ రైతులు, నిరుద్యోగ యువత, పరిశోధనలు చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కేంద్రంలో బెల్లం ఉప ఉత్పత్తులతో పాటు చిరుధాన్యాలు, పనస ప్రాసెసింగ్ ఉత్పత్తులను కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దీనివలన గిరిజన ప్రాంత రైతులకు ఆర్థికంగా పుంజుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి గుడివాడ అమర్నాథ్, అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విష్ణువర్ధన్ రెడ్డి విచ్చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రైతులకు 25 శంకుస్థాపన కార్యక్రమంలో పవర్ పాయింట్ విధానం ద్వారా ఈ సెంటర్ పనిచేసే విధానాన్ని వైస్ ఛాన్సర్ తెలియజేస్తారని తెలిపారు. ఇప్పటికే ఈ కేంద్రం నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. మరో మూడు మాసాల్లో దీన్ని పూర్తిస్థాయిలో రైతులకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని అమె కోరారు.

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు

డిసెంబర్ లో ఉద్యోగుల పరస్పర బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం బదిలీలపై పూర్తి నిషేధం తొలగించి పూర్తి స్థాయి బదిలీలకు అవకాశం కల్పించడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. బదిలీలపై జూన్ ఒకటో తేదీ నుంచి మళ్లీ నిషేధం అమల్లోకి రానుంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.

మున్సిపల్ బేరర్లకు మాతృం: ప్రాంతం ఆధారంగా స్టేషన్ పాయింట్లను కేటాయించారు. కేటగిరి 4 ఉన్న ప్రాంతాల్లో పని చేసిన వారికి ఏడాది సర్వీసుకు 5 పాయింట్లు చొప్పున, కేటగిరీ 1,2,3 లో పని చేసిన వారికి ఏడాదికి 1,2,3 పాయింట్లు చొప్పున కేటాయించారు. ప్రత్యేక కాంపిటెంట్ అథారిటీల ద్వారా ఉపాధ్యాయుల సీనియార్టీ, వెబ్ ఆప్షన్స్ ఆధారంగా బదిలీ ప్రక్రియ కొనసాగనుంది. బదిలీ ప్రక్రియ లో ఏ ఇద్దరికి సమాన పాయింట్లు వచ్చిన వారి సీనియార్టీని పరిగణలోకి తీసుకొనున్నారు. మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీకి ప్రత్యేక మార్గదర్శకాలను విద్యా శాఖ జారీ చేసినుంది. పాత స్టేషన్ పాయింట్ ఆధారంగానే బదిలీ ప్రక్రియ కొనసాగుతుందని..ప్రస్తుత స్టేషన్ల పాయింట్లు పరగణలోకి తీసుకోరని ప్రభుత్వం స్పష్టం చేసింది.

తల్లికి బాగోలేకపోతే డ్రామాలంటారా? : సజ్జల

రాసిన లేఖకు సీబీఐ నుండి ఇంకా బదులు రాలేదు. కేంద్ర బలగాలు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నారు. కర్నూల్ ఎస్పీ సహకరించడం లేదని ఎవరు చెప్పారు? సీబీఐ వాళ్ళు చెప్పారా? అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న రోజు డైవర్షన్ కోసం కేంద్ర బలగాలు అని ప్రచారం చేశారు. అలాంటి ప్రచారం జరుగుతున్నప్పుడు మా పార్టీ కార్యకర్తలు అభిమానంతో వస్తారు. ఏంటీ ఈ అన్యాయం అని అడగడానికి కార్యకర్తలు వస్తారు. తల్లి ఆరోగ్యం బాలేకపోతే డ్రామా అంటున్నారు. దుర్మార్గం కదా? ఇలాంటి ప్రచారం జరుగుతుంటే కడుపు మండదా..? తప్పుడు వార్తలు వేస్తుంటే కొందరు అభిమానులు ఆవేశంలో రియాక్ట్ అయ్యి ఉంటారు. సీబీఐ కు రాష్ట్ర పోలీసులకు ఏం చర్చలు జరిగాయో తెలీదు. డిపార్ట్మెంట్ టూ డిపార్ట్మెంట్ చాలా జరుగుతాయి. అవినాష్ రెడ్డి ఏమైనా పరార్ అవుతున్నాడా? శిక్ష పడి తప్పించుకుని తిరుగుతున్నాడా? వారం రోజులు సమయం అడిగాడు. ఇస్తారో వచ్చి తీసుకుని వెళ్లారో మాకేం తెలుసు. తీసుకుని వెళ్లినా పోయేదేముంది. తల్లికి కి కొడుకు అవసరం ఉంది కనుక వారం రోజులు సమయం కావాలని కోరారు. చంద్రబాబు అధికారంలో ఉనప్పుడు రాష్ట్రంలోకి సీబీఐ నో ఎంట్రీ జీఓ తెచ్చాడు. ఈరోజు గగ్గోలు పెడ్తే వాళ్ళు అనాడు యెందుకు నొరెత్తలేదు' అని మండిపడ్డారు సజ్జల.

నీతి అయోగ్‌పై సీఎం జగన్ సన్నాహక సమావేశం

ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు ఇచ్చారు.

ఈ సమావేశానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఏ కోటేశ్వరరావు, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్ కుమార్, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్, వైద్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె నివాస్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ వినోద్ కుమార్, సీపీఎల్ఎ సెక్రటరీ ఏఎండి ఇంతియాజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి విజయసునీత ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

అవినాశ్ రెడ్డి అరెస్టుకు సుప్రీంకోర్టు సుముఖం

వివరించారు. వాదనల అనంతరం తెలంగాణ హైకోర్టులో పెండింగ్ లో ఉన్న అవినాష్ రెడ్డి ముందస్తు బెయిలు పిటిషన్ పై మే 25న విచారణ జరిపి ఆదేశాలు ఇవ్వాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది.

ప్రేమ పేరుతో మోసం

జాకీర్ అక్కడికక్కడే మరణించగా.. యువతి, ఆమె సోదరుడు ఇండోర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే శివాని పరిస్థితి విషయమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

కాల్పుల అనంతరం ఖాదీ తన ఫేస్‌బుక్‌లో యువతితో కలిసి దిగిన ఫొటోలో పోస్టు పెట్టాడు. 'ప్రేమ పేరుతో నాకు ద్రోహం చేసింది. అందుకే ఆమెను చంపాను. జీవితంలో తనకు మర్చిపోలేని బాధను ఇచ్చాను' అని పోస్టులో పేర్కొన్నాడు. అయితే కొన్ని గంటలకే అతడి మృతదేహం రైల్వే ట్రాక్‌పై కనిపించింది. కదులుతున్న రైలు నుంచి కిందకు దూకండంతో అతడు మరణించి ఉంటాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని జిల్లా పోలీసు చీఫ్ యస్‌పాల్ సింగ్ రాజ్‌పుత్ తెలిపారు.

ప్రధాన రహదారులపై ఆక్రమణలను తొలగించండి

రహదారులను శుభ్రం చేసే సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ సరిగా లేనందునే పారుశుద్ధ్య పనులు సరిగా జరగడంలేదని తెలిపారు. ఇక పై పారుశుద్ధ్య పనులు నిర్వహించే సమయంలో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు.

ఆనంతరం 82వ వార్డులో ఎన్టీఆర్ గ్రౌండ్ లో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను వార్డ్ కార్పొనేటర్ మందపాటి సునీతతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో ఏ ఏ ఆటలు జరుగుతున్నాయి అని ఆరా తీశారు. పిల్లలకు అందించే బ్రేక్ ఫాస్ట్ లో ఏమి ఇస్తున్నారు... మెనూ సీ పరిశీలించారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో ప్రధమ చికిత్స కు సంబంధించి మెడికల్ క్యాంపు లో ఏ ఏ మందులు ఉన్నాయో పరిశీలించారు. అనకాపల్లి 4 వార్డులకు గాను 20 ప్రాంతాలలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ఎస్ వి రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం 24-05-2022
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ట మాసం

తిథి : శు. పంచమి రా. 12.52
నక్షత్రం : పునర్వసు ప. 01.52 వ.
వర్జ్యం : రా. 10.41 ల 12.27 వ.

అక్రిడిటేషన్ల జారీలో వివక్షతపై ఈనెల 29వ తేదీన ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరసన

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీలో వివక్షత కనబరుస్తున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ వైఖరికి నిరసనగా రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కాకినాడ జిల్లా డీపీఆర్ఓ కార్యాలయం ఎదుట ఈ నెల 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా కన్వీనింగ్ కమిటీ తెలిపింది. ప్రభుత్వం అసంబద్ధంగా తీసుకువచ్చిన జీఓను తక్షణం మార్పు చెయ్యాలని, నిబంధనలు సడలించాలని ఫెడరేషన్ జిల్లా కన్వీనింగ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని, ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ నిరసన కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొనవలసిందిగా వారు పిలుపునిచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా కన్వీనింగ్ కమిటీ తెలిపింది.

వ్యాపారస్తుల నుంచి టెండర్లు కావాలా కాకినాడ ఆర్టీసీ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లా కాకినాడ డిపో పరిధిలోని పెద్దాపురం, పెదపూడి 'సి' క్లాస్ బస్ స్టేషన్లో గల స్టాల్స్,షాపులు, ఖాళీ స్థలము,సైకిల్, స్కూటరు,కారు పార్కింగు తదితర వ్యాపారం చేసుకొనుటకు అనుభవము, ఆసక్తి కలిగిన సంస్థల వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టెండర్ పనులను కాకినాడ డిపో మేనేజర్ వారి కార్యాలయంలో ది. 23నుండి 29 వరకు అన్ని కార్యాలయ పనిదినములలో ఉదయం 10.30 గం.లనుండి సాయంత్రం 05.00గం.లవరకు ది. 30 ఉదయం 10.30గం.నుండి 12.00 గం.ల వరకు అమ్మబడును.పూర్తి చేసిన టెండరు ఫారంలు ఈనెల30 ఉదయం 10.30గం. నుండి 02.00గం.ల లోపు కాకినాడ డిపో మేనేజర్ వారి కార్యాలయం నందు ఏర్పాటు చేసి టెండరు బాక్సులో వేయాలి పేర్కొన్నారు.అదే రోజు మధ్యాహ్నం 03.00గం లకు టెండరుదారుల సమక్షంలో టెండర్ల తెరవబడతాయని, ఎటువంటి కారణం చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు రద్దు చేయుటకు ఎపిఎస్ఆర్టీసికి పూర్తి అధికారం కలదు ఆయన తెలిపారు.

అవినాశ్ రెడ్డి ఎక్కడికైనా పారిపోయాడా? ఎందుకు ఇలాంటివి రాస్తున్నారు?: పేర్ని నాని

వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి తల్లి అనుపత్రిలో చికిత్స పొందుతుండగా, వివేకా కేసులో అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు అవినాశ్ ఎత్తుగడలు అంటూ కొన్ని వర్గాల మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు తమ ఎంపీకి బాసటగా నిలుస్తున్నారు. తాజాగా, వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని మీడియా ముందుకు వచ్చారు.

గుండెపోటుకు గురైన తల్లికి చికిత్స అందిస్తుంటే ఎంపీ అవినాశ్ విచారణ నుంచి వెసులుబాటు కోరారని, దానిపై రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. మెరుగైన చికిత్స కోసం అవినాశ్ తల్లిని హైదరాబాద్ తరలిస్తుంటే, మార్గమధ్యంలో మంచి ఆసుపత్రి ఉండడంతో అత్యవసర వైద్యం కోసం కర్నూలు విశ్వభారతి ఆసుపత్రికి తరలించారని పేర్ని నాని వివరించారు. ఇదేమైనా తప్పా అని ప్రశ్నించారు.

ఇప్పటికే అవినాశ్ రెడ్డి పలుమార్లు సీబీఐ విచారణకు హాజరయ్యారని, అరెస్ట్ భయం ఉంటే హాజరయ్యేవారేనా? అని పేర్కొన్నారు. దీనిపై పత్రికల్లో దారుణమైన కట్టుకథలు రాస్తున్నారని, హెలికాప్టర్ లో కేంద్ర బలగాలు దిగుతున్నాయని రాశారని విమర్శించారు. నాడు చంద్రబాబు... మోదీతో గొడవపెట్టుకుంటే సీబీఐ రాష్ట్రంలోకి అడుగుపెట్టకూడదని హుకుం జారీ చేశారని, నేడు అందుకు భిన్నంగా మాట్లాడుతున్నారని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

"అవినాశ్ రెడ్డి ఎక్కడికైనా పారిపోయాడా... లేదే! కేసుల్లో చంద్రబాబు ఎందుకు బెయిల్ తెచ్చుకుంటున్నాడు? టీవీల్లో డిబేట్లు పెట్టేవాళ్లు, ఎండా కాలంలోనూ కోట్లు వేసుకుని తిరిగేవాళ్లు ఎందుకు కేసుల్లో బెయిల్ తెచ్చుకుంటున్నారు? చంద్రబాబు ఎన్ని కేసుల్లోనైనా బెయిల్ తెచ్చుకోవచ్చా? ఏనాడైనా చంద్రబాబు విచారణ ఎదుర్కొన్నాడా? నిజాయతీని నిరూపించుకున్నాడా? చంద్రబాబు అన్నం తిని బతకడం కంటే బెయిల్ మీద బతకడమే ఎక్కువగా ఉంది" అని విమర్శించారు.

చంద్రబాబు కోసం మీడియా సంస్థలు ఎంతకైనా బరితెగించడం చూసి రాష్ట్ర ప్రజలు జాలిపడాలని అన్నారు. ఆఖరికి రామోజీరావు కూడా బెయిల్ తెచ్చుకోవచ్చు కాని, అవినాశ్ రెడ్డి మాత్రం బెయిల్ తెచ్చుకోకూడదా? బెయిల్ తెచ్చుకునే అర్హత రామోజీరావు, చంద్రబాబు, రాధాకృష్ణలకే ఉందా? ఇంకెవరికీ లేదా? అని పేర్ని నాని నిలదీశారు. కనీస మానవత్వం లేని వాళ్లు... జగన్ ను చూస్తే వీళ్లకు ఈ కడుపు మంట ఎందుకో అర్థం కాదు అని వ్యాఖ్యానించారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 24-05-2023

జీవితమంటే....

ఉత్సాహంగా ఉన్నప్పుడు, ఈ వాక్యాలనే చదివి వున్నట్లయితే, ఏదో చదివామనుకుంటూ, ఆ తరువాత సదరు వాక్యాలనే మరిచి పోయేవాళ్ళం. అయితే నిస్తేజంగానున్న ఆరోజున ఈ వాక్యాలు మనలో కలిగించే ఉత్సాహాన్ని ఎన్నటికీ మరచిపోలేము. అందుకే మనం సూతనోత్సాహంతో మారిపోవాలనుకున్నప్పుడు, ఆ వాక్యాలను చద వడం మొదలుపెడదం. ఫలితంగా అవి మరింత అర్థవంతంగా మనలో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. అడ్డుకట్టను తొలగిస్తే, దూసుకెళుతుందే నీటిప్రవాహంవల, మనలోనున్న చిన్న చిన్న అడ్డంకులను తొలగించే శక్తి ఆశావహదృక్పథంతో కూడిన ఆలోచనలకు ఉన్నాయన్నది నిజం. మనం నీరవనిస్తేజాలతో ఉన్నప్పుడు తలత్రే భావనలే మన దాహానికి మంచినీళ్ళలా, ఆకలికి ఆహారంలా మన జీవితాన్ని మార్చేస్తున్నాయి.

'నీకు ఎదురైనది ఎంత పెద్ద కష్టం అనే విషయాన్ని దేవునికి చెప్ప వద్దు. నీకు తోడుగా నిలిచిన వ్యక్తి ఎంత పెద్ద దేవుడనే విషయాన్ని ఆ కష్టంతో చెప్పు' అని అంటుంటారు. ఈ విధంగా ఆలోచించడం వల్ల మనకు ఎదురైన సమస్య ఒకేరోజులో మాయమైపోతుందని అర్థం కాదు. ఒకేరోజులో జరిగే అద్భుతాలు అరుదు.

ఈ ప్రపంచం యొక్క ప్రత్యేకత క్షణక్షణానికి మారుతుండటమే. 'రాయిలాగ, చెట్టులాగ, అడవి, కొండగుట్టలాగ మారకుండా ఉండేందుకు నేనొక వన్యప్రాణి కాదు. మార్పు అనేది మానవ లక్షణం మారుతున్న ప్రపంచ మహత్యం తెలుసుకుంటూ నీకు తోడుగా నిలిచిన వ్యక్తి ఎంత పెద్ద దేవుడనే విషయాన్ని ఆ కష్టంతో చెప్పు' అని అంటుంటారు. ఈవిధంగా ఆలోచించడం వల్ల మనకు ఎదురైన సమస్య ఒకేరోజులో మాయమైపోతుందని అర్థం కాదు. ఒకేరోజులో జరిగే అద్భుతాలు అరుదు.

ఈ ప్రపంచం యొక్క ప్రత్యేకత క్షణక్షణానికి మారుతుండటమే. ' రాయిలాగ, చెట్టులాగ, అడవి, కొండగుట్టలాగ మారకుండా ఉండేం దుకు నేనొక వన్యప్రాణిని కాదు. మార్పు అనేది మానవలక్షణం. మారు తోన్న ప్రపంచం యొక్క మహాత్మ్యాన్ని తెలుసుకుంటున్నాను' అని రిళిచాడు ఓ కవ్వీరుడు. మనం ఆశపడినా, ఆశపడకపోయినా, మన చుట్టూ మార్పులు జరుగుతూనే ఉంటాయి. వాటిని ఆశావహ దృక్పథంతో, ఆనందంగా స్వీకరించబోతున్నామా? అనే విషయాన్ని మనమే నిర్ణయించాలి. నిత్యం మన బలహీనతలను తలుచుకుంటూ ప్రక్కకు తొలగిపోకుండా, మన శక్తియుక్తులతో పొరాడినప్పుడే జీవితం ఆసక్తికరంగా ముందుకు సాగుతుంటుంది. మనం అనుకున్న విష యాలను కూడ సాధించగల అవకాశం దొరుకుతుంటుంది.

జపానీయులు చేపలకూరను అమితంగా ఇష్టపడి తింటుంటారు. అందులోను అక్కడున్న ఓ ప్రత్యేకమైన దీవిలో లభించే చేపల రుచి, ప్రపంచంలో మరెక్కడా లభించదనేది వారి యొక్క ప్రగాఢ విశ్వాసం. అయితే ఆ దీవిలో పట్టుకున్న చేపలను, ఇంటికి తీసుకొచ్చి వండుకుని తింటే, రుచిగా అనిపించలేదు. అందుకని పడవలో కొన్ని కిలోమీటర్లు పయనించి, అక్కడే చేపలను పట్టుకుని, వండు కుని, తిని, తిరుగు పయనమవుతుండేవారు. ఇందుకోసం రెండు రోజుల సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఆ దీవిలో సముద్రపు అలలు అడ్డదిడ్డంగా ఎగిసెగిసి పడుతుండటం వలన పడవలలో వెళ్ళే వారికి ఏ క్షణంలోనైనా ప్రమాదాలు జరుగవచ్చు.

ఆ చేపలను పట్టుకొచ్చి రుచిమారకుండా విక్రయిస్తే బాగా డబ్బు లను దండుకోవచ్చనే అభిప్రాయంతో కొంతమంది రకరకాల ప్రయ త్నాలను చేశారు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినప్పటికీ, ఊరుకు తీసుకొచ్చిన చేపలు, అక్కడే వండుకుని తినిన చేపలు అందించిన రుచిని ఇవ్వలేదు.

జాలరులు మంచుగడ్డలను తీసుకెళ్ళి, వలలు వేసి పట్టుకున్న చేపలను వాటి మధ్యన పెట్టి విక్రయించారు. అయినప్పటికీ ఆ దీనిలో వండినప్పటి రుచి లభించలేదు. దీనిలో పట్టుకుని వండుకుని తిన్న చేపలకూరకు, అక్కడ్నుంచి తెచ్చి వండుకున్న చేపలకూరకు మధ్య చాలా వ్యత్యాసం ఉందన్న విషయాన్ని అందరూ ఒప్పుకోకతప్పలేదు. 'నీళ్ళు లేకుండా చేపలు చనిపోవడం వలన, వాటి యొక్క అసలైన రుచి లభించడం లేదు' అని భావించి, చిన్న చిన్న నీటి తొట్టెలను తీసుకెళ్ళి, వాటిల్లో పట్టుకున్న చేపలను వేసి తీసుకొచ్చారు. చేపలను ప్రాణాలతో పట్టుకొచ్చినందువల్ల 'అదే రుచి దొరుకుతుందన్న నిమ్మకం. అయితే వాళ్ళుకు ఏమరుపాటే మిగిలింది.

'సముద్రంలో చేపలను పట్టుకుని, వండుకుని తిన్నప్పుడు ఉన్న రుచి, అవే చేపలను కొన్ని కిలోమీటర్ల దూరానికి తీసుకొచ్చి వండితే, ఎందుకు లభించడం లేదు?' అ సందిగ్ధతకు లోనయ్యారు. అయినప్పటికీ వాళ్ళ యొక్క ప్రయత్నాలను వదలిపెట్టలేదు. మనిషి యొక్క ప్రత్యేక లక్షణం నిరంతర ప్రయత్నాలను చేస్తుండటమే. ఇంకా చెప్పాలంటే అగ్నిపర్వతాలు, ఎగిసెగిసి పడుతోన్న సముద్రం మధ్య నివశిస్తోన్న జపానీయులలో పొరాడే గుణం అధికం. అందుకే తమ ప్రయత్నాలను కొనసాగిస్తూనే ముందుకు సాగారు. విశాలమైన సముద్రంలో ఉడుతోన్న చేపలు, చిన్న చిన్న తొట్టెలలో రెండురోజులుపాటు జటేతనంగా ఉండటంవల్ల, ఆ చేపలలోని రుచి తగ్గిపోతున్నట్లుగా భావించి, కొత్త పద్ధతిని అమలుపరిచారు.

తాము పట్టుకున్న చేపలను ఓ పెద్దతొట్టెలో వేసి, ఓ చిన్న సొరచేప నోటిని కుట్టివేసి, ఆ తొట్టెలో వేశారు. సొరచేపను చూడగానే ఆ తొట్టెలోని చేపలన్నీ భయంతో అటుఇటు ఈదసాగాయి. అనంతరం రెండు రోజులు గడిచిన తరువాత ఆ చేపలను వండుకుని తింటే, ఏమాత్రం రుచి తగ్గలేదు. జపానీయులకు సంతోషం. జీవితం ఆనందమయంగా మారిపోవాలంటే, చురుకుగా పరు గులు పెడుతూనే ఉండాలి. సమస్యలే లేకపోతే మనం పరుగులు పెట్టము. సోమరిపోతులుగా మారిపోతుంటాము.'అంటూ ఆసక్తికర ముగా చెప్పిన ఈ కథ యొక్క సారాంశం నాకు రుచికరంగా అనిపిం చింది. నాలో కొత్త ఉత్సాహాన్ని కలిగించింది. ఒకేవిధంగా ఉంటుండే జీవితం రుచికరముగా అనిపించదు. జీవితం నిస్తేజంగా అనిపించినప్పుడల్లా, మనచుట్టూ చురుకుదనం.

ఈనెల 27,28 తేదీల్లో జార్జిక్లబ్ యోగాసెంటర్ వార్షికోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జార్జ్ క్లబ్ లో నిర్వహిస్తున్న యోగా సెంటర్ ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 27 , 28 తేదీల్లో నిర్వహించనున్నట్లు యోగా గురువు , కేంద్రం గౌరవాధ్యక్షులు భీశెట్టి దొరమ్మ నాయుడు తెలిపారు . ఈ సందర్భంగా అందరికీ ఆరోగ్యం పెంపొందించేందుకు ఈనెల 27 న యోగాపై చైతన్య ర్యాలీ పట్టణ పురవీధుల మీదగా ఉంటుంది, 28 ఆదివారం యోగాసనాలు పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి సత్కారాలు , సాయంత్రం జార్జ్ క్లబ్ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు హాజరు అవుతారని ఆయన తెలిపారు. భారత స్వాభిమాన ట్రస్ట్ , పతాంజలి యోగ సమితి భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు భీశెట్టి అన్నారు . యోగా గురువు ఎం . జనార్దన్ (జగన్) , పెంటకోట సుబ్రహ్మణ్యం , కో లవర్తి కన్నబాబు , భీమరిశెట్టి శ్రీనివాసరావు , అడారి చిన్న వీరు నాయుడు , కాంత్రేగుల మురళి , కొణతాల శివాజి , ఏ . రామకృష్ణ , మాదేటి సత్యనారాయణ , కె . వి సత్యనారాయణ , కొణతాల పెద్ద కాంత్రేగుల చిన్న , అడారి ప్రేమ్ కుమార్ , డి శ్రీనివాసరావు , పండూరి సత్యనారాయణ , గణేష్ , మహేష్ యోగ ప్రియులు యావన్మంది ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

భారత్‌మాల పనులకు ప్రణాళికాయుత చర్యలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లా పరిధిలో భారత్‌మాల కింద మంజూరైన పనులను ప్రణాళికాయుతంగా చేపట్టి, వేగవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. భారత్‌మాల పరిధిలోని జాతీయ రహదారుల పనులపై మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డా. ఆర్.మహేష్ కుమార్‌తో కలిసి జాతీయ రహదారులు, రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, పరిశ్రమలు, పర్యాటకం తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పార్టులను జాతీయ రహదారులతో అనుసంధానించే ప్రణాళికల్లో భాగంగా అచ్చంపేట జంక్షన్ నుంచి యానాకరేజ్ పోర్టు వరకు మంజూరైన దాదాపు 13 కి.మీ. నాలుగు లైన్ల జాతీయ రహదారి ప్రాజెక్టుపై చర్చించారు. త్రెయిన్ల అవుట్‌లెట్లు, కల్వర్టులు, పైవంతెనలు, రైల్వే క్రాసులు, అప్రోచ్ రహదారులు, పైపులైన్లు తదితరాలకు సంబంధించిన వివరాలను ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భవిష్యత్తులో కాకినాడ గ్రామీణం, పట్టణ ప్రాంతాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకుండా, సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. రహదారి నిర్మాణానికి అనుగుణంగా విద్యుత్ స్తంభాలను షిఫ్టింగ్ చేయాలన్నారు. డ్రెయిన్ వ్యవస్థ సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. నీరు ఎక్కడా నిలిచిపోకుండా చూడాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఇందుకు సంబంధించిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. జాతీయ రహదారి ప్రాజెక్టు పనులు సజావుగా జరిగేందుకు వీలుగా ఎప్పటికప్పుడు సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. సమావేశంలో కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, ఎన్‌హెచ్‌ఏఐ పీడీ డి.సురేంద్రనాథ్, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం టి.మురళి, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, డీఎఫ్‌వో ఐపీ రాజు, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ సత్యకుమారి, కాకినాడ అర్బన్ తహసీల్దార్ పీవీ సీతాపతిరావు, కాకినాడ రూరల్ తహసీల్దార్ వి.మురార్జి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలను అందించాలి

విజయనగరం: ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ఇప్పటివరకు అందిస్తున్న సేవలపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ఘోషానుపత్రి, జిల్లా సర్వజన ఆసుపత్రులను మంగళవారం ఉదయం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

ఘోషా ఆసుపత్రిని కలెక్టర్ నాగలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, పిల్లల వార్డులు, ఐపీ రిజిస్ట్రేషన్, స్కానింగ్ సెంటర్, ల్యాబ్, ఈసిజి, ట్రయేజ్ రూమ్, ఐసియు, ప్రీ ఆపరేషన్ వార్డు, పోస్టు ఆపరేషన్ వార్డు, ఎస్ఎన్‌సీయు తదితర అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పేషెంట్లతో మాట్లాడి, వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులతో సమావేశమై, అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు ఎసిలు, డెన్స్‌ట్యాప్‌లు, ఫ్రంటర్లు, స్కానర్లు, హిస్టోమేట్, సి-ట్యాప్, వెంటిలేటర్లు తదితర పరికరాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జనరేటర్‌కు ఆటో స్విచ్ సౌకర్యాన్ని కల్పించాలని చెప్పారు. అధునీకరించిన ఆపరేషన్ థియేటర్‌ను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రారంభించారు.

ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సర్వజన ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆమె తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్లను, ఐసియు, ఓపీ, వార్డులను, స్కానింగ్, ఎక్స్‌రే, ఈసిజి విభాగాలను, బ్లడ్ బ్యాంక్, ల్యాబరేటరీలను పరిశీలించారు. అనంతరం వివిధ విభాగాధిపతులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లతో సమావేశమయ్యారు. వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకున్నారు. డాక్టర్ల విజ్ఞప్తి మేరకు కల్చర్ ల్యాబ్ మెటీరియల్, ఇతర విభాగాల నిపుణులు, ఐటిడిఏ నుంచి కో-ఆర్డినేటర్, థైరాయిడ్ టెస్టింగ్ కిట్స్, జనరేటర్, బయోమెట్రిక్ పరికరాలు, నెట్ సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా కేంద్రాసుపత్రి కొత్తగా భోధనాసుపత్రిగా రూపాంతరం చెందడం వల్ల, మొదట్లో కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతాయని, వాటనిని సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. త్వరలో బోధనాసుపత్రి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, వాటికి సంసిద్ధులు కావాలని కోరారు. ఎక్కడైనా సిబ్బంది వృధాగా ఉన్నట్లయితే, వారిని ఇతర విభాగాలకు సర్దుబాటు చేయాలని సూచించారు. వైద్య రంగంలో ఏ రకమైన ఖాళీ ఉండకూడదన్నది ప్రభుత్వ విధానమని, దానికి అనుగుణంగా ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, సూపరింటెండెంట్ డాక్టర్ అప్పలనాయుడు, వివిధ విభాగాల అధిపతులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ ఎత్తును తక్షణమే తగ్గించాలి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): మంగళవారం అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచి పెంట శాంత కుమారి పర్యటనలో భాగంగా అరకు వేలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి దగ్గర ఆరు స్పీడ్ బ్రేకర్స్ చాలా ఎత్తులో ఏర్పాటు చేయడం వలన. పురిటి నొప్పులతో ఉన్న గర్భిణి స్త్రీలకు మహిళలకు వాహనంలో వివిధ రకాల రోగులు ప్రయాణించేటప్పుడు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు అలాగే 108. 104 వాహనాలు కూడా రాకపోకలకు ఆటంకం కలుగుతుంది వాహనదారులు మా వాహనాలు ఈ స్పీడ్ బ్రేకర్లు ఎత్తులో ఉండటం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారు అని ఆవేదన చెందుతున్నారు అదేవిధంగా వాహనాలు మరమ్మతులకు గురి అవుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు కావున సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ స్పీడ్ బ్రేకర్ ఎత్తును తగ్గించి. వాహనదారులకు ప్రయాణికులకు తక్షణమే సౌకర్యం చేయగలరని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అరకు వేలి మండల ఉపాధ్యక్షుడు పాంగి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపరంగి వెంకట్ బాబు పి చిన్న స్వామి ప్రయాణికులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కలను పంపిణీ చేసిన ఎస్టీపీసీ సిజిఎం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా ఎన్టిపిసి సింహాద్రి దిపాజంలినగర్ నర్సరీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సంస్థ సిజిఎమ్ సంజయ్ కుమార్ సిన్హా పలు రకాల పండ్ల మొక్కలను ముత్యాలమ్మపాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు,మరియు కార్పొరేట్ బొట్టా సూర్యకుమారి లు మండలంలో వివిధ గ్రామాలకు పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఈడి డిపార్ట్మెంట్ ,జిఎమ్ దశరథ ,ఎన్టిపిసి అధికారులు , ముత్యాలమ్మపాలెం గ్రామ నాయకులు ,మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మొరు , మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న , మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ,సూరాడ ముత్యాలరావు ,సమ్మంగి సోమేశ్వరరావు ,కణితి చినసోమేశ్వరరావు మరియు నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో పిల్లలకు ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డులో పిల్లలకు వేసవి ఉచిత శిక్షణ శిబిరాలను ను జీవీఎంసీ అధ్యక్షులో మంగళవారం వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ, వార్డు స్పెషల్ ఆఫీసర్ అప్పాజీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేసవికాలంలో వాలీబాల్, కిక్ బాక్సింగ్, కరాటె వంటివి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పిల్లలు ఆటలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

ఈ క్యాంపులో పిల్లలకు పౌష్టికాహారం కొరకు ఉడకబెట్టిన గుడ్లు, పాలు,బిస్కెట్ ప్యాకెట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ ఏఎన్ఎంలు కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఆర్.నారాయణ మూర్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాల యాన్ని ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణ మూర్తి మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం ఏయూ అభివృద్ధి చేస్తున్న కె.వి గోపాల స్వామి ఆరుబయట రంగస్థలాన్ని సందర్శించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంను పూర్తిస్థాయిలో ఆధునీకరించి, తీర్చిదిద్దుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.కళలకు, నాటక రంగాన్ని పెద్దపీట వేసే విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఆంధ్రవిశ్వకళా పరిషత్ పేరును సార్థకత తీసుకువచ్చే విధంగా అధికారులు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్సు స్టీఫెన్‌లు పాల్గొన్నారు.

ఎప్పుడూ నిర్వహించని రీతిలో మహానాడు

రాజమహేంద్రవరం: గతంలో ఎప్పుడూ నిర్వహించని రీతిలో రాజమహేంద్రవరంలో మహానాడు నిర్వహిస్తామని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచే అంశాలను పార్టీ అధినేత చంద్రబాబు.. మహానాడులో ప్రకటిస్తారని అన్నారు. విజయదశమి నాటిని సమగ్రమైన, రాష్ట్ర భవిష్యత్తును మార్చే దిశగా రూపొందించిన మేనిఫెస్టోను విడుదల చేస్తామన్నారు. ఈ నెల 26వ తేదీన చంద్రబాబు రాజమహేంద్రవరం చేరుకుంటారని.. అదే రోజు సాయంత్రం పొలిట్‌బ్యూరో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. మహానాడులో ప్రవేశపెట్టనున్న 15 తీర్మానాలపై చర్చించి ఆమోదిస్తామన్నారు. 27న 15 వేల మంది ప్రతినిధుల సభలో చంద్రబాబు పాల్గొంటారని పేర్కొన్నారు. 28న మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అచ్చెన్నాయుడు తెలిపారు. మహానాడు నుంచే ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

లంగ్ క్యాన్సర్ ఉంటే ఈ లక్షణాలు కనిపిస్తాయి

మనదేశంలో ఎక్కువగా కనిపించే అయిదు క్యాన్సర్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ కారణంగా సంభవిస్తున్న మరణాల్లో 25 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్లే జరుగుతున్నాయి. అందుకే ఇది అత్యంత ప్రమాదకర క్యాన్సర్ అని నిపుణులు చెబుతున్నారు. ఈ క్యాన్సర్ రావడానికి కారణాల్ని కచ్చితంగా చెప్పలేం. స్మోకింగ్ దీనికి ప్రధాన కారణం అని నిపుణుల అంచనా. స్మోకింగ్ అలవాటు లేనంత మాత్రాన ఈ క్యాన్సర్ రదని రిలాక్స్ అవ్వడానికి లేదు. పొగతాగని వారికీ ఈ క్యాన్సర్ వస్తుంది. ఇమ్యూనిటీ మన మీద దాడిచేయడం వల్ల వచ్చే జబ్బులు, ఎక్సిలేట్, వాతావరణంలో ఉండే రేడియేషన్, అరుదుగా జన్యువులు కూడా ఈ క్యాన్సర్‌కు కారణం కావొచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి గురుగ్రామ్‌లోని నేషనల్ రిఫరెన్స్ లాబొరేటరీ హెడ్ శిల్పీ అస్థానవత్, దీని గురించి కొన్ని విషయాలు మనతో షేర్ చేశారు.

ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటే... అక్కడి కణాలు నియంత్రణ లేకుండా అపరిమితంగా పెరిగిపోవడమే. సాధారణంగా శ్వాసనాళాల కణాలలో, బ్రోన్కియోల్స్/అల్వియోలీ వంటి ఊపిరితిత్తుల భాగాలలో క్యాన్సర్ స్టార్ట్ అవుతుంది. క్యాన్సర్ మొదట ఊపిరితిత్తుల్లోని ఎపిథీలియల్ కణాల్లో కనిపిస్తే దాన్ని 'ప్రైమరీ లంగ్ క్యాన్సర్' అంటారు. క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాల నుంచి కూడా ఊపిరితిత్తులకు వ్యాపిస్తుంది దీన్ని సెకండరీ లంగ్ క్యాన్సర్ అంటారు. ఉదాహరణకు చాలామందిలో రొమ్ముక్యాన్సర్ మెటాస్టాటిస్ వల్ల ఊపిరితిత్తులకూ సోకుతుంది.

ప్రైమరీ లంగ్ క్యాన్సర్ రెండు రకాలు ఉంటుంది. స్మాల్‌సెల్ లంగ్‌క్యాన్సర్, నాన్-స్మాల్‌సెల్ లంగ్ క్యాన్సర్

స్మాల్‌సెల్ లంగ్‌క్యాన్సర్: ఇది స్మోకింగ్ చేసే వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. మొత్తం లంగ్ క్యాన్సర్లలో 14 శాతం ఇవే ఉంటాయి. ఈ క్యాన్సర్ వేగంగా పాకుతుంది. ఇది ప్రధానంగా స్మాల్ సెల్ కార్సినోమా , కంబైన్డ్ స్మాల్ సెల్ కార్సినోమా కావచ్చు. ఇవి వేగంతా వ్యాప్తిచెందడం వల్ల లింఫ్‌నోడ్స్, ఎముకలు, మెదడు, అడ్రినల్ గ్రంథి, కాలేయంలోకి పాకే అవకాశాలున్నాయి.

నాన్-స్మాల్‌సెల్ లంగ్ క్యాన్సర్: లంగ్ క్యేన్సర్‌తో బాధపడేవారిలో 80 నుంచి 85 శాతం మంది నాన్-స్మాల్‌సెల్ లంగ్ క్యాన్సర్ కేసులే. ఇది ప్రధానంగా అడెనోకార్సినోమా, పొలుసుల కణ క్యాన్సర్, పెద్ద సెల్ కార్సినోమా వల్ల కావచ్చు.

ఈ లక్షణాలు కనిపిస్తాయి.. తీవ్రమైన దగ్గు, ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గే సమయంలో రక్తం పడటం, అలసటగా అనిపించడం, కారణం లేకుండా బరువు తగ్గడం, ఎముకల్లో నొప్పి, వేలిగోళ్లు బాగా వెడల్పుకావడం, జ్వరం, పిల్లికూతలు, ఆహారం రుచించకపోవడం. అయితే, ఈ లక్షణాలు ఇతర వ్యాధులలో కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలలో ఏవైనా కనిపించినట్లయితే ఖచ్చితంగా డాక్టర్‌ను కలవండి.

స్మోకింగ్ మానేయండి.. లంగ్ క్యాన్సర్ పేషెంట్స్‌లో స్మోకింగ్ అలవాటు ఉన్నవారే ఎక్కువ. ఇతర కారణాల వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చిన వారితో పోలిస్తే, స్మోకింగ్ వల్ల లంగ్ క్యాన్సర్ వచ్చే వ్యక్తులు.. మరణించే అవకాశం 15 నుంచి 30 శాతం ఎక్కువ. సిగరెట్ తాగేవారు కూడా రకరకాలు ఉంటారు, కొంతమంది చైన్ స్మోకర్స్, మరికొందరు రోజుకు ఒకటి, రెండు సిగరెట్టు తాగుతారు. ఈ తీవ్రత బట్టి, క్యాన్సర్ తీవ్రత ఆధారపడి ఉంటుంది. లంగ్ క్యాన్సర్ ఉందని నిర్ధరణ అయిన తర్వాత, స్మోకింగ్ పూర్తిగా మానేసిన వ్యక్తులు కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, స్మోకింగ్ అలవాటు లేనివారికంటే.. వీరికి ప్రాణాపాయం ఎక్కువగా ఉంటుంది.

వీటిని తింటే కిడ్నీలకు చాలా మంచిది

సరైన నిద్ర..నిద్ర లేకపోవడం వల్ల అది మీ కిడ్నీల పనితీరుని నెమ్మదిగా మార్చి కిడ్నీలు పాడయ్యేలా చేస్తుంది. కాబట్టి హాయిగా నిద్రపోవాలని సూచిస్తున్నారు. నిద్రలేకపోవడం వల్ల కిడ్నీలపై మాత్రమే కాదు. అనేక భాగాలకు కూడా ఇబ్బంది ఎదురవుతుంది. కాబట్టి హాయిగా నిద్రపోవాలి. రోజుకి 6 నుంచి 8 గంటలు నిద్ర మంచిదని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ మీరు నిద్ర సమస్యలు ఎదుర్కొంటుంటే వాటికి సంబంధించిన సమస్యల్ని దూరం చేసేందుకు నిపుణుల సలహా తీసుకోవచ్చు.

ఉప్పు తగ్గించడం.. అన్ని వేసి చూడండి.. నన్ను వేసి చూడండి అంటుండట ఉప్పు. అవును ఉప్పు తక్కువైనా, ఎక్కువైనా ఆ పదార్థం రుచే మారుతుంది. ఇది కేవలం రుచికే కాదండి.. ఆరోగ్యం విషయంలోనూ అవసరమే. ఎందుకంటే ఉప్పు కొన్ని సందర్భాలలో మంచిదే కానీ, ఉప్పు తీసుకోవడం వల్ల బాడీలో యూరినరీ ప్రోటీన్ లెవల్స్ పెరుగుతాయి. ఇది ప్రమాదకరం, సీజన్‌ల వారీగా మూలికలు తీసుకోండి. అదే విధంగా మీ భోజనంలో ఉప్పు ఎక్కువగా వాడకండి.

విటమిన్స్‌తో కూడిన పుడ్.. మంచి ఆరోగ్యం మనం తీసుకునే మంచి ఆహారంపై ఆధారపడి ఉంటుంది. మనం ఏం తింటామో దాని మీదే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఆహారం విషయంలో ఎప్పుడు కూడా రాజీ పడొద్దు. సరైన విధంగా, మంచి తాజా ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. మీ డైట్‌లో విటమిన్స్ లేకపోవడం కూడా కిడ్నీల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కాబట్టి మీరు తీసుకునే పుడ్స్ మంచి విటమిన్స్‌తో నిండి ఉండాలని గుర్తుపెట్టుకోండి.

పెయిన్ కిల్లర్స్.. బాడీలో ఏదైనా నొప్పిగా అనిపిస్తే మనం నొప్పి తగ్గించే పెయిన్ కిల్లర్స్ వేసుకుంటాం. కానీ, గుర్తుపెట్టుకోండి. వీటిని తీసుకోవడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడి సమస్యగా మారుతుందని గుర్తుపెట్టుకోండి. అందుకే ఎక్కువగా పెయిన్ కిల్లర్స్ వేసుకోకూడదు. ఇందుకోసం మీ డాక్టర్స్ ఏం సజెస్ట్ చేస్తారో వాటిని పాటించండి. వారు సమస్యకి కచ్చితమైన మార్గాన్ని సూచిస్తారు.

వర్కౌట్.. వర్కౌట్ శరీరానికి ఎప్పుడు మంచిదే. ముఖ్యంగా కిడ్నీ ఫంక్షన్‌కి కూడా కాబట్టి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే రెగ్యులర్‌గా వర్కౌట్ చేయాల్సిందే. దీని వల్ల శరీరం, మనసు రెండు కూడా ఉల్లాసంగా ఉంటాయి. వారంలో కనీసం 4 నుంచి 5 సార్లు వర్కౌట్ చేయడం మంచిది. దీని వల్ల వచ్చే లాభాలను మీరు అనుభవిస్తారు. జిమ్‌కి వెళ్తడం కుదరకపోతే యోగా, అది కూడా కష్టం అనుకుంటే కనీసం నడక లాంటివి ప్రాక్టీస్ చేయండి.

ఆల్కహాల్.. ఆల్కహాల్ ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు వాటి పనితీరును తగ్గించిన వారవుతాం. కాబట్టి ఆల్కహాల్ అలవాటుకి దూరంగా ఉండండి. దీని వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. మితిమీరిన ఆల్కహాల్ మీ ఆరోగ్యాన్ని చాలా విధాలుగా హాని చేస్తుంది. దీని వల్ల నిద్ర వస్తుందని భ్రమ పడతారు చాలా మంది. అది తాత్కాలికమే. అందుకే దీనికి దూరంగా ఉండడమే మంచిది.

పొగ త్రాగడం.. పొగ త్రాగడం వల్ల కిడ్నీలే కాదండి.. గుండె, ఊపిరితిత్తులకి కూడా సమస్యే. కాబట్టి ఈ అలవాటుకి దూరంగా ఉంచడం మంచిది. ఇది మీతో పాటు మీ పక్క వారికి కూడా హాని చేస్తుందని గుర్తుపెట్టుకోండి. అందుకే ఈ అలవాటునికి కూడా మానేయడం చాలా మంచిది. దీని వల్ల మీతో పాటు మీ చుట్టు పక్కల వారికి కూడా మంచి జరుగుతుందని గుర్తుపెట్టుకోండి. దీని మరిచిపోయేందుకు మీరు నిపుణుల సలహా తీసుకోవచ్చు.

ఏం తినాలంటే.. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని మంచి ఆహార పదార్థాలు తినాలని ముందుగా చెప్పుకున్నాం. మరి ఏం తినాలి. బ్లూ బెర్రీస్, కాలీఫ్లవర్, రెడ్ కలర్ గ్రేప్స్, ఎగ్ వైట్స్, వెల్లుల్లి, బకీట్, ఆలివ్ ఆయిల్, బెల్ పెప్పర్స్ ఇవన్నీ కూడా కిడ్నీలను ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

ఈ ట్యాబ్లెట్స్ వాడితే జుట్టు రాలడం తగ్గుతుందట

ఈ మధ్య కాలంలో ఎక్కువ మంది పురుషులు, స్త్రీలు కూడా జుట్టు రాలిపోవడం సమస్యతో బాధ పడుతున్నారు. నిజానికి జుట్టు రాలిపోవడం మొదలైందంటే ఎక్కువ మోతాదులో జుట్టు ఊడిపోతూ ఉంటుంది. దీని కారణంగా మనం ఎంతో బాధపడిపోతూ ఉంటాము. మానసికంగా కూడా కుంగిపోయిన వాళ్ళు చాలా మంది ఉన్నారు. అయితే జుట్టు రాలిపోకుండా ఉండాలంటే ఈ ఇంటి చిట్కాలను అనుసరించొచ్చు.

ఆహారంలో మార్పులు చేసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకుని జుట్టు రాలిపోకుండా ఉండొచ్చు. అయితే మరి అసలు ఎందుకు జుట్టు రాలిపోతూ ఉంటుంది..? దీనికి గల కారణాలు ఏమిటి అనేది ముందు తెలుసుకుందాం. ఒకటి కాదు రెండు కాదు చాలా కారణాల వల్ల జుట్టు రాలిపోతుంది అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అయితే మరి అసలు జుట్టు ఎందుకు రాలిపోతుంది

జుట్టు రాలిపోవడం వెనక ఉన్న కారణాలు :

ఒత్తిడి : ఒత్తిడి గురించి కొత్తగా చెప్పేదేమి లేదు ఇంటి పనులు ఆఫీసు పనులు ఇలా వీటితోనే సమయమంతా అయిపోతోంది. పైగా పనులని సరైన సమయానికి పూర్తి చేయాలని ఎంతో ఒత్తిడితో ఉంటారు. ఒత్తిడి కారణంగా పోషక పదార్థాలు బ్యాలెన్స్‌గా ఉండవు ఈ ముఖ్య కారణం వల్ల జుట్టు రాలిపోతుంది. కాబట్టి ఒత్తిడికి వీలైనంత వరకు దూరంగా ఉంటే మంచిది.

ఒత్తిడిని అధిగమించడానికి తగిన పద్ధతుల్ని అనుసరించండి.

ఒత్తిడిని దూరం చేయడానికి యోగా, మెడిటేషన్ బాగా సహాయపడుతాయి.

మ్యూజిక్ వినడం వల్ల కూడా ఒత్తిడి దూరమవుతుంది.

చక్కగా పాజిటివ్ ఆలోచనలు కలిగి నెగిటివ్ ఆలోచనలను పక్కన పెట్టేస్తే కూడా మనకు ప్రశాంతంగా హాయిగా వుంటుంది.

ఇలా ఈ మార్పులు చేసుకుంటే ఒత్తిడికి దూరంగా ఉండొచ్చు. అందమైన కురులను కూడా పొందొచ్చు.

తీసుకునే ఆహారం : మనం తీసుకునే ఆహారం ఎంతో ముఖ్యమైనది. మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం ఆధారపడి ఉంది. అలానే మంచి ఆహారం తీసుకుంటే కురులు కూడా బాగుంటాయి. ఆరోగ్యకరమైన కురులను పొందాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. బయోటిన్, జింక్, విటమిన్ డి ఆహారంలో లేకపోతే జుట్టు రాలిపోతూ ఉంటుంది. కాబట్టి మంచి ఆహారాన్ని తీసుకోండి. సమతుల్యమైన ఆహారం తీసుకోండి. ప్రతి రోజు అన్ని రకాల పోషక పదార్థాలు డైట్‌లో ఉండేలా చూసుకోండి.

బరువు తగ్గడం : ఎవరైనా బరువు తగ్గారంటే జుట్టు రాలిపోతూ ఉంటుంది. దీనికి గల కారణం ఏమిటంటే కొన్ని ముఖ్యమైన పోషక పదార్థాలు ఒంట్లో తగ్గిపోయి కొన్ని పోషక పదార్థాల లోపం కలుగుతుంది. ఈ కారణంగా కూడా జుట్టు రాలిపోతూ ఉంటుంది. కనుక మీరు బరువు తగ్గిపోతూ ఉండే జాగ్రత్త వహించండి.

వయసు : జుట్టు రాలిపోవడానికి వయసు కూడా ఒక కారణం. వయసు పైబడే కొద్ది జుట్టు రాలుతుంది. ఆడవారిలోనూ మగవారిలోనూ కూడా ఈ సమస్య కలుగుతుంది.

అసలు ఎందుకు జుట్టు రాలుతుంది.....? అసలు ఎందుకు జుట్టు రాలుతుంది, ఏమవుతుంది అనేది చూస్తే.. పైన తెలిపిన ఏ కారణాల వల్లనైనా సరే జుట్టు ఊడిపోవచ్చు. పైన ఉన్న కారణాల వల్ల ఫాలికల్స్‌కి సమస్య వచ్చి హెయిర్ ఫైబర్ బలహీన పడిపోతుంది. ఇలా హెయిర్ ఫైబర్‌కి సమస్య కలిగినప్పుడు జుట్టు ఊడిపోతూ ఉంటుంది. ఫాలికల్ చనిపోతే దానికి మరో పరిష్కారం లేదు. హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ తప్ప. ఒకవేళ కనుక మీ జుట్టు రాలిపోతోందని మీరు సరిగ్గా గమనించినట్లైతే సరైన పోషక పదార్థాలు తీసుకోవడం సరైన హెయిర్ కేర్ తీసుకోవడం వలన ఈ సమస్య నుండి బయటపడవచ్చు.

జుట్టు రాలిపోకుండా ఉండాలంటే ఈ పద్ధతులను అనుసరించండి : ముందట జుట్టు రాలుతోందని మీరు గమనించినట్లయితే ఒత్తిడి లేకుండా ఉండండి. ఒత్తిడి లేకుండా ఉంటే జుట్టు మరియు చర్మ సమస్యలు రావు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, బ్యాలెన్స్ డైట్ తీసుకోవడం వల్ల జుట్టు రాలదు.

సరైన పోషక పదార్థాలు అందకపోవడం వల్ల జుట్టు ఎక్కువ రాలుతుంది. కాబట్టి మంచి పోషక పదార్థాలను తీసుకుంటూ ఉండండి.

వీటితో పాటుగా జుట్టు సమస్యలు కలిగితే మరి కొన్ని టిప్స్ కూడా వున్నాయి. వాటినైనా అనుసరించవచ్చు.

మరి కొన్ని టిప్స్ :

హెయిర్ ప్రొడక్ట్స్: మార్కెట్లో వివిధ రకాల హెయిర్ ప్రొడక్ట్స్ దొరుకుతాయి. మీరు జుట్టుకు మేలు చేసే హెయిర్ ప్రొడక్ట్స్ ని ఉపయోగించి జుట్టురాలిపోవడం సమస్య నుండి బయట పడవచ్చు. వంట పదార్థాలు జుట్టుకు మేలు చేస్తాయి. ఈ పదార్థాలు ఉండే సీరంని ప్రతి రోజు ఉదయం సాయంత్రం అప్లై చేసుకోండి. తద్వారా జుట్టు రాలకుండా ఉంటుంది.

సప్లిమెంట్స్ : అన్ని పోషక పదార్థాలు ఆహారం ద్వారా అందవు. అందుకనే సప్లిమెంట్స్ ను తీసుకోండి. మల్టీవిటమిన్, ఫోలిక్ యాసిడ్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, బయోటిన్ మొదలైన వాటిని తీసుకోవచ్చు.

క్లినికల్ ట్రీట్మెంట్ : క్లినికల్ ట్రీట్మెంట్‌ను కూడా చాలా మంది చేయించుకుంటారు. advanced level of hair loss వంటివి మీరు తీసుకుని జుట్టు రాలిపోకుండా చూసుకోవచ్చు.

లోషన్, స్ప్రే, పౌడర్, క్రీమ్.. ఏ సన్‌స్క్రీన్ మీకు మంచిది?

సన్‌స్క్రీన్ కేవలం ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు, వేసవి కాలంలో మాత్రమే వాడాలని కొంత మంది అనుకుంటారు. కానీ, అది నిజం కాదు. ఏడాది పొడవునా సన్‌స్క్రీన్ వాడాల్సిందే. చర్మ సంరక్షణ కోసం సన్‌స్క్రీన్ వాడాలని డెర్మటాలజిస్టులు సూచిస్తుంటారు.

సన్‌స్క్రీన్ వాడకపోవడం వల్ల UV-సంబంధిత చర్మ క్యాన్సర్‌లు మరియు అకాల చర్మం ముడతలు పడే ప్రమాదం ఉంది. దానిని మీ ముఖం మీద మాత్రమే వాడితే సరిపోదు. చర్మ క్యాన్సర్ అభివృద్ధి చెందే సాధారణ ప్రాంతాలైన తల చర్మం, పెదవులు, చెవులు, మెడ మరియు చేతులు వంటి %౫౦% ఎక్స్‌పోజర్‌ను పొందే తరచుగా పట్టించుకోని ప్రాంతాలపై కూడా శ్రద్ధ వహించాలి.

శుభవార్త ఏమిటంటే, లోషన్‌లు, స్ప్రేలు, స్టిక్‌లు, పౌడర్‌లు, జెల్ మరియు మేకప్-SPF హైబ్రిడ్‌లతో సహా వివిధ సన్‌స్క్రీన్ ఫార్ములేషన్‌లు మార్కెట్‌లో ఉన్నాయి. మీరు ఏ రకమైన సన్‌స్క్రీన్ ను ఎంచుకున్నా.. కనీసం 30 SPFతో నీటి-నిరోధక ఎంపికను ఎంచుకోవాలని డెర్మటాలజిస్టులు సూచిస్తున్నారు.

మీరు సన్‌స్క్రీన్ గురించి ఆలోచించినప్పుడు, తెల్లటి క్రీమ్ లేదా లోషన్ గుర్తుకు రావచ్చు. కానీ ఈ సన్‌స్క్రీన్ లు చాలా అప్‌గ్రేడ్ అయ్యాయి. ఇప్పుడు ముఖం మరియు శరీరానికి సంబంధించి టాప్-రేటెడ్ ఆప్షన్‌లు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో చాలా తేలికైనవి, అన్ని స్కిన్ టోన్‌లకు మంచివి మరియు ప్రతి బడ్జెట్‌కు తగినవి ఉన్నాయి.

అవి నూనె మరియు నీట ఎమల్షన్‌లు. ఎమల్షన్‌లు సులభంగా వ్యాప్తి చెందగలవు. దీని వల్ల క్రీములు, లోషన్లు చర్మంపై పూర్తిగా వ్యాపిస్తాయి. దీని వలన మీరు అప్లికేషన్ సమయంలో స్పాట్‌లను కోల్పోయే అవకాశం తక్కువ.

అవి స్కిన్స్‌పై ఉపయోగించడం చాలా సవాలుగా ఉంటాయి. మేకప్ ధరించేవారు వాటిని మళ్లీ అప్లై చేయడం కష్టంగా ఉంటుంది. కొన్ని ఫార్ములాలు ముఖంపై ఉపయోగించినప్పుడు రంధ్రాలు మూసుకుపోతాయి. వీటిని వాడే ముందు బాటిల్‌పై ''నాన్‌కామెడోజెనిక్'' అనే పదాన్ని చూసుకోండి.

లోషన్‌లు మరియు క్రీమ్‌లకు స్ప్రే చేయగలిగే సన్‌స్క్రీన్ లు ప్రత్యామ్నాయం. ఏరోసోల్‌లు, కంటిన్యూస్ స్ప్రే నాన్‌ఏరోసోల్స్ మరియు పంప్ టాప్‌లు, ముఖం మరియు శరీరానికి సంబంధించిన ఎంపికలు ఉన్నాయి.

చాలా మంది సన్‌స్క్రీన్ స్ప్రేలను అలా కొట్టేస్తే సరిపోతుందని అనుకుంటారు. కాని, క్రీములు, లోషన్ల వలె స్ప్రే కొట్టిన తర్వాత కూడా రుద్దడం మాత్రం మర్చిపోకూడదు. ఇప్పటి ఉన్న సమయంలో స్ప్రే ఉపయోగించడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అదే ఆరుబయట స్ప్రే ఉపయోగించడం వల్ల బయట పిచే గాలుల వల్ల స్ప్రే వృథా అవుతుంది.

ఏరోసోల్ స్ప్రే సన్‌స్క్రీన్‌లు సున్నితమైన చర్మాన్ని చికాకు పెట్టగల పదార్థాలు (ఇథైల్ క్లోరైడ్, ప్రొపెల్లెంట్‌లు మరియు డై- మరియు ట్రై-క్లోరోఫ్లోరోమీథేన్ వంటివి) కలిగి ఉండవచ్చు. అలాగే, సన్‌స్క్రీన్ స్ప్రే చేసే సమయంలోనే నీరుగా చర్మంపై కాకుండా.. ముందుకు చేతులతో స్ప్రే చేసుకుని తర్వాత చర్మంపై రుద్దుకోవాలని డెర్మటాలజిస్టులు చెబుతున్నారు.

మల్టీపర్పస్ సన్‌స్క్రీన్ స్టిక్‌లు ముఖం మరియు పెదవుల కోసం ప్రత్యేకంగా రూపొందించనవి. ఈ మధ్యకాలంలో సన్‌స్క్రీన్ స్టిక్స్ చాలా మెరుగుపడ్డాయి. సన్‌స్క్రీన్ స్టిక్‌లలో సాధారణంగా నూనె ఉంటుంది. నీరు ఉండదు మరియు అధిక మైనపు కంటెంట్ వాటిని ఘనమైన ఆకృతిని ఇస్తుంది.

కంటి కింద ఉన్న ప్రాంతాన్ని రక్షించడానికి అవి తరచుగా ఉపయోగించబడతాయి. కానీ అవి మీ ముఖం అంతటా ఉపయోగించడానికి అనుకూలంగా ఉంటాయి. గుర్తుంచుకోవలసిన ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే స్టిక్ ఫార్ములేషన్‌ల విషయానికి వస్తే తక్కువగా అప్లై చేయడం సులభం. మీరు కవర్ చేస్తున్న ప్రాంతంపై సన్‌స్క్రీన్ స్టిక్‌ను నాలుగు సార్లు ముందుకు వెనుకకు రాయాలి. ఆ తర్వాత సన్‌స్క్రీన్‌ను రుద్దాలి.

ఒక్క చోట మాత్రమే రాస్తే సరిపోతుంది అనుకున్న సమయంలో స్టిక్ పక్కగా పని చేస్తాయి.

పౌడర్ సన్‌స్క్రీన్‌లు పార్టబుల్, సన్‌స్క్రీనని ముఖం మరియు నెత్తిమీద మళ్లీ అప్లై చేయడానికి అనుకూలమైన ఎంపిక. వాటి ఫార్ములాల్లో మినరల్ సన్‌స్క్రీన్‌లు టైటానియం డయాక్సైడ్ మరియు జింక్ ఆక్సైడ్ పొడి రూపంలో ఉంటాయి.

ప్రతి రెండు గంటలకు శ్రద్ధగా మళ్లీ అప్లై చేసుకునే సున్నితమైన చర్మం మరియు మేకప్ ధరించిన వారికి ఇది స్మార్ట్ రీఅప్లికేషన్ ఎంపికగా చేస్తుంది. వాటిలో చాలా వరకు పైనెని తగ్గించే మేకప్ సెట్టింగ్ పౌడర్‌లను రెట్టింపు చేస్తాయి.

పౌడర్ సన్‌స్క్రీన్ అనేది ముఖం మరియు స్కాల్ప్‌కి మళ్లీ అప్లై చేయడం కోసం చక్కగా ఉంటుంది.

మేకప్-సన్‌స్క్రీన్ హైబ్రిడ్‌లు

మేకప్-సన్‌స్క్రీన్ హైబ్రిడ్‌లు చాలా మంది ఎంపికగా నిలుస్తున్నాయి. లేతరంగు మాయిశ్చరైజర్, ఫౌండేషన్, ప్రైమర్ మరియు బ్యూటీ బామ్ మరియు కలర్ కరెక్టింగ్ క్రీమ్‌లు ఉన్నాయి. అందాన్ని ఇష్టపడేవారికి ఇది మంచి ఎంపిక. కానీ అవి పౌడర్‌లు మరియు స్ప్రేల మాదిరిగానే ఉంటాయి కాబట్టి మీరు తగిన మొత్తాన్ని వర్తింపజేస్తున్నారని నిర్ధారించుకోవడం ముఖ్యం.

మీ జీవనశైలి ఎలా ఉంటుందన్న దానిపై సన్‌స్క్రీన్ ను ఎంచుకోవాలని అంటారు డెర్మటాలజిస్టులు. లోషన్, క్రీము, స్టిక్స్.. ఏదైనా, సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని చెబుతుంటారు.

ఎర్రబెండకాయ తింటే.. ఆరోగ్యానికి మంచిది..!



బెండకాయ కర్రీ.. చాలా మంది పేవరెట్ లిస్ట్‌లో ఉంటుంది. దీంతో ఫ్రై, పులుసు, సాంబార్, కర్రీ, పకోడీ, పచ్చడి.. ఇలా చాలా రకాలు చేసుకుని ఎంజాయ్ చేస్తూ ఉంటాం. మనం గ్రీన్ బెండకాయ చాలా సార్లు డిష్ చేసే ఉంటాం, మీరెప్పుడైనా రెడ్ బెండకాయను టేస్ట్ చేశారా? దీన్ని కుంకమ బెండకాయ అని కూడా అంటారు. భారతీయ కాస్త్రవేత్తలు 23 ఏళ్ల శ్రమతో ఈ వైరైటీ బెండకాయను అభివృద్ధి చేశారు. కాశీలో దీన్ని అభివృద్ధి చేసిన మూలంగా.. కాశీ బెండకాయ అని కూడా పిలుస్తారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెజిటబుల్ రీసెర్చ్ అభివృద్ధి చేసిన ఈ బెండకాయలో సాధారణ బెండకాయతో పోలిస్తే.. జిగురు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉంటాయి. గ్రీన్ బెండకాయ పోషకాల పవర్ హౌస్. సాధారణ బెండకాయలో స్వల్పంగా పిండి పదార్థాలు, ప్రొటీన్లు ,విటమిన్-ఎ, విటమిన్-బి1, బి2, బి3, బి9, విటమిన్-సి, విటమిన్-ఇ, విటమిన్-కె వంటి విటమిన్లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇది తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినవ్వటికీ.. ఎర్ర బెండకాయ తింటే గుండెకు మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తరచు మన డైట్‌లో చేర్చుకుంటే ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని అంటున్నారు.

కాశీ బెండలోని పోషకాలు.. ఎర్ర బెండకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాశీ బెండలో కేలరీలు, పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వు, ఫైబర్, మెగ్నీషియం ఉంటాయి. ఇవే కాకుండా, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ బి6 పుష్కలంగా ఉంటాయి. ఈ వైరైటీ బెండలో కేలరీలు, పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి.

గుండెకు మేలు చేస్తుంది.. మీ హార్ట్ హెల్తును కాపాడుకోవడానికి ఎర్ర బెండకాయను మీ డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో సోడియం తక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

కొలెస్ట్రాల్ కరుగుతుంది.. ఓ మీడియా కథనం ప్రకారం, ఎర్ర బెండకాయలో దాదాపు 94 శాతం పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఇమ్యూనిటీ పెరుగుతుంది.. కుంకుమ బెండకాయలో 21 శాతం ఐరన్, 5 శాతం ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పెంచడానికి సహాయపడతాయి.

జీవక్రియ మెరుగుపడుతుంది.. శ్వాస, జీర్ణక్రియ వంటి ముఖ్యమైన పనులకు శక్తిని అందించడానికి జీవక్రియ అవసరం. జీవక్రియ మెరుగ్గా ఉండే.. ఆరోగ్యంగా ఉంటాం. ఎర్ర బెండకాయలో ఉండే ఐరన్, ప్రొటీన్ జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

ఈ ఇళ్లు అటూ ఇటూ తిరుగుతాయట..

నిరంతరం సూర్యకాంతిని వినియోగించుకునేందుకు కొన్ని దేశాల్లో వివిధ కోణాల్లో తిరిగే ఇళ్లను అభివృద్ధి చేశారు. వాటి విశేషాలివి..

ప్రపంచంలోని కొన్ని దేశాల్లో సూర్యుడి వెలుతురు తక్కువ సమయమే ఉంటుంది. అందువల్ల అక్కడి ఇళ్లలో చీకటిగా అనిపిస్తుంది. నిత్యం విద్యుద్దీపాలు వెలిగించుకోవాలి. దాంతో కరెంటు బిల్లు ఎక్కువగా వస్తుంది. సౌర ఫలకాలు వాడి విద్యుత్తు అదా చేద్దామన్నా భానుడి గమనం పూటపూటకీ మారుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి తిరిగే ఇళ్లను అభివృద్ధి చేశారు. వాటి ప్రత్యేకతల గురించి తెలుసుకోండి.

గిరాసోల్ హౌస్

మ్యాగ్ కన్‌స్ట్రక్షన్ బిల్డర్ జాన్ ఆంబ్రియోలో కొంతమంది వాస్తు శిల్పుల సహాయంతో సూర్యుడు తిరిగే దిశకు అనుకూలంగా మారే ఇంటిని అభివృద్ధి చేశాడు. దాని పేరు 'గిరాసోల్ హౌస్'. ఇటాలియన్ భాషలో 'గిరారే' అంటే 'తిరగడం', 'సోల్' అంటే 'సూర్యుడని' అర్థం. సౌర విద్యుత్తు సహాయంతో తిరిగే ఈ ఇల్లు ప్రస్తుతం ఆస్ట్రేలియా దేశంలోని కాన్‌బెర్రాలో ఉంది. 28 చక్రాల స్టీల్ ఫ్రేమ్‌పై దీనిని నిర్మించారు. కేవలం ఒక బల్బు వెలగడానికి ఎంత విద్యుత్తు ఖర్చు అవుతుందో అంతే శక్తితో ఇందులో అమర్చిన మోటార్లు పని చేస్తాయి. ఐపాడ్‌ను ఉపయోగించి కూడా ఇంటి యజమాని తనకు నచ్చిన దిశలోకి ఇంటిని మార్చుకోవచ్చు.

డోమ్ హౌస్

ఫ్రాన్సుకు చెందిన డోమ్‌స్పేస్ కంపెనీ 2300 చదరపు అడుగుల విస్తీర్ణంలో డోమ్ హౌస్‌ను నిర్మించింది. చెక్కతో చేసిన ఈ ఇల్లు పేరుకు తగ్గట్లే గుమ్మటం ఆకారంలో ఉంటుంది. ప్రస్తుతం దీన్ని న్యూయార్క్‌లోని న్యూపాల్ట్ వద్ద ప్రదర్శనకు ఉంచారు. మధ్యలో అమర్చిన ఇరుసు ద్వారా ఇది 360 డిగ్రీల కోణంలో తిరుగుతూ సూర్యరశ్మిని వినియోగించుకుంటుంది. ఈ ఇంటి నిర్మాణంలో దేవదారు, వెదురు చెక్కలను, సున్నపురాయిని వాడారు. తుపానులు, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తులను తట్టుకునేలా దీనిని తీర్చిదిద్దారు. ఆసక్తి ఉన్నవారికి ఈ ఇంటిని రోజుల లెక్కన అద్దెకిస్తున్నారు.

ది 359 హౌస్

ఒరెగాన్‌కు చెందిన పాత్ ఆర్కిటెక్చర్ కంపెనీ నిర్మించిన ఈ ఇల్లు కేవలం 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో.. చాలా చిన్నగా ఉంటుంది. యంత్రాల సహాయం లేకుండానే ఈ ఇంటిని మనుషులే కదిలించొచ్చు. దాంతో సమయాను కూలంగా సూర్యరశ్మిని ఇంటిలోకి వచ్చేలా చూసుకోవచ్చు. ఇంటి కింద అమర్చిన వ్యవస్థ చాలా తేలికగా, సులువుగా కదిలేలా తయారు చేశారు. దాంతో చిన్నపిల్లలు కూడా ఈ ఇంటిని కదిలించవచ్చని నిర్మాణదారులు చెబుతున్నారు.

సన్‌హౌస్ 360

'సన్‌హౌస్ 360' ఇరుసు ఆధారం చేసుకొని సొంతంగా చుట్టూ తిరుగుతుంది. దాంతో కావాల్సినంత సౌరశక్తిని సంగ్రహించుకుంటుంది. అందువల్ల సాధారణ ఇంటితో పోలిస్తే ఈ ఇంటిలో నివసించే వారికి 70శాతం విద్యుత్తు బిల్లు అదా అవుతుందని దాని తయారీదారులు వెల్లడించారు. మొబైల్ యాప్ ద్వారానూ ఇంటి దిక్కును మార్చుకునే వెసులుబాటు కల్పించారు.

ఎవెరింగమ్ హౌస్

ఈ ఇల్లు అష్టభుజి ఆకారంలో కన్పిస్తుంది. అందువల్ల సూర్యుడి నుంచి పడే ఎండ మొదలుకొని, వర్షతేరక దిశలోని నీడనూ సరి సమానంగా వినియోగించుకోవచ్చు. ఇంట గోడలపై అమర్చిన టచ్ స్క్రానెళ్ల సాయంతో అవసరాలకు తగ్గట్లుగా దిశను మార్చుకోవచ్చు.

భార్య కోసం తిరిగే ఇల్లు

బెల్జియంకు చెందిన ఫ్రాంకోయిస్ మసాపు అనే వ్యక్తి 1958లోనే 1400 అడుగుల చదరపు విస్తీర్ణం కలిగిన ఇంటిని నిర్మించాడు. ఏడాది మొత్తం ఈ ఇంట్లో సూర్యుడి వెలుతురు పడేలా దాన్ని డిజైన్ చేశాడు. ఇటుక, సిమెంటు వినియోగించి బలమైన పునాది కట్టాడు. మోటార్ అమర్చి దానిపై స్టీల్ ట్రాక్ తిరిగే ఏర్పాట్లు చేశాడు. అనారోగ్యం బారిన పడిన తన భార్య త్వరగా కోలుకునేందుకు ఎండ కావాలనే ఉద్దేశంతో ఫ్రాంకోయిస్ ఈ నిర్మాణాన్ని చేపట్టాడట.

రొటేటింగ్ హౌమ్, శాన్ డియాగో

మౌంట్ హెలిక్స్ వాలుపై నిర్మించిన ఈ ఇంటి విస్తీర్ణం 5300 చదరపు అడుగులు. ఇందులోని ఒక అంతస్తులో ఉండి 360 డిగ్రీల కోణంలో తిరుగుతూ చుట్టు పక్కలి ప్రదేశాలను చూడొచ్చు. మరో విశేషం ఏమిటంటే ఇందులో కార్‌ను ఒక దిశలో పార్క్ చేసి కావాల్సినప్పుడు స్విచ్ వేసి మరో దిశలోకి మార్చుకోవచ్చు. 1.5 హార్స్ పవర్ డీసీ మోటార్ సాయంతో ఈ ఇంటి రొటేషన్ వ్యవస్థ పని చేస్తుంది.

డి ఏంజెలో హౌస్

కాలిఫోర్నియాలోని స్సా క్రీక్ విలేజ్‌లో రొటేటింగ్ డి ఏంజెలో హౌస్ కన్పిస్తుంది. దీనిని 130 డిగ్రీల కోణంలో తిప్పి.. చుట్టూ ఉన్న పర్వతాల అందాలను వీక్షించొచ్చు. అల్యూమినియం స్ట్రెలైట్ అండ్ స్పెషాలిటీ కార్పొరేషన్ వ్యాపారవేత్త ఫ్లాయిడ్ డి ఏంజెలో దీనిని తయారు చేశాడు. 857 చదరపు అడుగుల విస్తీర్ణం కల ఈ ఇల్లు పూర్తిగా తెలుపురంగులో ఉంటుంది. లోపల మాత్రం లగ్జరీ సదుపాయాలు కల్పించారు.

లగ్జరీ బ్యూటీ బ్రాండ్.. మలీశా ఖర్వా

ముంబికివాడలో పుట్టిన ఓ 14 ఏళ్ల అమ్మాయి.. ఓ లగ్జరీ బ్యూటీ బ్రాండ్‌కు అంబాసిడర్‌గా ఎంపికైంది. తన ప్రతిభతో హాలీవుడ్‌లోనూ అవకాశం దక్కించుకుంది. మలీశా ఖర్వా గురించి తెలుసుకుందామా?

ఇంటర్నెట్ డెస్క్: ముంబికివాడలో ఉండే ఓ చిన్నారి.. తన ఐదేళ్ల వయసులో బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా ర్యాంప్‌వాక్ చూసి తాను ఉండాల్సిన ప్రపంచం ఇదేనని డిసైడ్ అయ్యింది. కట్ చేస్తే.. ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలేందుకు సిద్ధమైంది. అదృష్టం కలిసొచ్చి మోడలింగ్‌లో అడుగుపెట్టిన ఈ బాలిక.. ఆత్మవిశ్వాసంతో సోషల్‌మీడియా స్టార్‌గా మారింది. ఇప్పుడు ఓ లగ్జరీ బ్యూటీ బ్రాండ్‌కు ప్రచారకర్తగా సంతకం చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమే 14 ఏళ్ల మలీశా ఖర్వా ..!

ఆ హీరో గుర్తించిన మట్టిలో మాణిక్యం..

ఆసియాలోనే అతిపెద్ద ముంబికివాడ ముంబయిలోని ధారావిలో ఓ నిరుపేద కుటుంబంలో జన్మించింది మలీశా ఖర్వా. తినడానికి తిండిలేని పరిస్థితుల్లో ఉన్నా.. మలీశాకు ఆత్మవిశ్వాసం మాత్రం నిండుగా ఉంది. గుక్కతిప్పుకోకుండా ఇంగ్లీషులో మాట్లాడగలదు. అదే ఆమెను ప్రత్యేకంగా మార్చింది. మలీశాకు ఐదేళ్ల వయసున్నప్పుడు ఓ ఫ్యాషన్‌షోలో ప్రియాంక చోప్రా ర్యాంప్‌వాక్ చేయడం చూసింది. అప్పుడే తాను కూడా మోడల్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, అందుకోసం ఏం చేయాలి..? ఎక్కడకు వెళ్లాలి అని తెలియని వయసు ఆమెది. సరిగ్గా ఏడేళ్ల తర్వాత అదృష్టం ఆమె తలుపుతట్టింది.

2020లో హాలీవుడ్ నటుడు రాబర్ట్ హాఫ్‌మన్ ఓ మ్యూజిక్ వీడియో చిత్రీకరణ కోసం ఇండియా టూరుకు వచ్చారు. సరిగ్గా అదే సమయంలో కరోనా కారణంగా లాక్‌డౌన్ ఆయన ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో తన వీడియోలో నటించేందుకు ముంబికివాడల్లో ఉండే పిల్లల కోసం వెతకడం మొదలుపెట్టాడు. సరిగ్గా ఆ సమయంలో మలీశా ఖర్వా అతడి కంట పడింది. అయితే ఆ వీడియోలోని పాత్రకు ఆమెను కాకుండా మరో చిన్నారిని ఎంపిక చేసుకున్నాడు రాబర్ట్. కానీ మలీశా ఆకట్టుకునే రూపం మాత్రం ఆయన మనసు నుంచి చెరిగిపోలేదు. ఆ తర్వాత ఆ చిన్నారితో మాట్లాడగా మోడల్ కావాలన్న ఆమె కోరికను బయటపెట్టింది. దీంతో రాబర్ట్ ఆమెకు ఆర్థికంగా సాయం చేసేందుకు 'గో ఫండ్ మి పేజ్'ను ఏర్పాటు చేయడంతో పాటు ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పేరుపై ఖాతా కూడా తెరిచాడు. తొలినాళ్లలో ఆమె వీడియోలను ఆయనే పోస్ట్ చేశారు.

తన జీవన స్థితిగతులతో పాటు ఎన్నో క్రియేటివ్ వీడియోలను మలీశా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడం మొదలుపెట్టింది. దీంతో సోషల్‌మీడియాలో సెన్సేషన్ అయ్యింది. ఆమె ఖాతాను 2.27లక్షల మంది అనుసరిస్తున్నారు. మలీశా వీడియోలకు ఎంతో పాపులారిటీ వచ్చింది. దీంతో ప్రముఖ బాలీవుడ్ తారల చిత్రాలను ప్రచురించే పీకాక్ మ్యాగజైన్ కూడా మలీశా చిత్రంలో కవరేపేజిని ప్రచురించింది. మోడల్‌లో పలు ఫొటోషూట్లలో, కార్యక్రమాల్లోనూ మలీశా మెరిసింది. ముంబికివాడ రాకుమారిగా గుర్తింపు పొందిన ఆమె తన వీడియోల్లో తరచూ theprincesfromtheslum అని రాస్తుంటుంది.

లగ్జరీ బ్రాండ్‌కు అంబాసిడర్‌గా..

ఇప్పుడు మలీశా మరో జాక్‌పాట్ కొట్టేసింది. ప్రముఖ లగ్జరీ సౌందర్య ఉత్పత్తుల సంస్థ ఫారెస్ట్ ఎసెన్షియల్ సరికొత్తగా చేపట్టిన 'యువతి కలెక్షన్'కు మలీశా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైంది. ఇటీవల ఈ కంపెనీ మలీశా వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా.. అది విపరీతంగా వైరల్ అయ్యింది. ఈ బ్రాండ్‌పై తన ఫొటోలను చూసుకుని ఆమె ఎంతో మురిసిపోయింది. పేదరికంలో ఉన్న చిన్నారులకు చదువు అందించాలనే లక్ష్యంగా ఫారెస్ట్ ఎసెన్షియల్ ఈ 'యువతి కలెక్షన్' తీసుకొచ్చింది. ఈ పేరుతో తీసుకొచ్చిన ఉత్పత్తుల విక్రయం నుంచి వచ్చిన డబ్బును సామాజిక కార్యక్రమానికి ఉపయోగించనుంది. దీనికి మలీశాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంచుకోవడం ప్రత్యేకం. "సాధించాలనే తపన ఉంటే ఎంత పెద్ద కల అయినా నిజం చేసుకోవచ్చని మలీశా నిరూపించింది." అని ఫారెస్ట్ ఎసెన్షియల్ రాసుకొచ్చింది. ఈ వీడియోకు లక్షలకొద్దీ వీక్షణలు, లైక్‌లు వచ్చాయి.

హాలీవుడ్ సినిమాల్లో..

గతేడాది ఆమె 'లివ్ యువర్ ఫేరీటెయిల్' అనే లఘుచిత్రంలో నటించింది. ఆ పార్టిఖిల్మ్ నటనపరంగా మలీశాకు ఎంతో పేరు తెచ్చింది. ఇటీవల ఆమె రెండు హాలీవుడ్ చిత్రాల్లో ఆఫర్ దక్కించుకున్నట్లు తెలుస్తోంది. అందమైన చిరునవ్వు.. ఆత్మవిశ్వాసంతో నేటితరంలో ఎంతో మంది అమ్మాయిలకు మలీశా స్ఫూర్తిగా నిలుస్తోంది.

ఆమె చీర.. ఐదుగురి ప్రాణాలు నిలిపింది

కళ్ల ముందు ఏదైనా ప్రమాదం జరిగితే చూసీ చూడనట్లు తప్పించుకుని పోయే వాళ్లను ఎందరినో చూస్తుంటాం. మరి కొందరు అంబులెన్స్, పోలీసులకు ఫోను చేయాలని యత్నిస్తారే తప్ప రంగంలోకి దిగి సాయం చేయాలన్న ఆలోచన చేయరు. బెంగళూరులో కురుస్తున్న భారీ వర్షాల వల్ల.. ఆదివారం కేఆర్ కూడలి సమీప అండర్ పాస్‌లో పొంగుకొచ్చిన నీటిలో మునిగి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భానురేఖ అనే టెకీ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటనలో చిక్కుకుంది ఆరుగురైతే మృతి చెందింది ఒకరు. మిగిలిన ఐదుగురిని ప్రాణాపాయం నుంచి కాపాడింది బీబీఎంపీ రక్షణ బృందం. ఆ రక్షణ బృందాలు సంఘటన స్థలానికి వచ్చేంత వరకు వారి ప్రాణాలను కాపాడింది మాత్రం ఓ మహిళ చీర. స్థానిక కేఆర్ కూడలిలోని అండర్ పాస్ వద్ద ఏదో గొడవగా ఉందని అదే మార్గంలో వెళ్తున్న ఓ మహిళ(42) గుర్తించింది. అండర్ పాస్‌లో నిండిన నీటిలో మీడియా ప్రతినిధి ఒకరు ఈత కొడుతూ మునిగిన కారులో చిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. వారిని రక్షించేందుకు తాడు అవసరమైంది. ఎవరైనా ఏదైనా అందించాలని ఆ యువకుడు కోరాడు. అందరూ చూస్తున్నారే తప్ప అతనికి ఏదైనా ఆధారాన్ని అందించాలనే ప్రయత్నం చేయలేదు. ఆ మహిళ తన చీరను విప్పి ఆ యువకుడికి అందించింది. అండర్ పాస్‌కు ఉన్న ఇనుప ఊచలకు కట్టిన ఆ చీరతో ఒక్కొక్కరుగా బయటకు రాగలిగారు. ఆ మహిళ చూపిన తెగువకు అక్కడి వారంతా అభినందించారు. మరో మహిళ తన వద్ద ఉన్న దుపట్టాను అమెకు అందించగా.. మరో వ్యక్తి తన చొక్కాను విప్పి ఆ మహిళకు ఇచ్చాడు. ఆ క్షణంలో మహిళ అందించిన చీర ఐదుగురి ప్రాణాలను నిలిపింది.

ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదంలో మృత్యువాత పడ్డ అన్నదమ్ములు



పేదరికం వెంటాడుతున్నా తల్లిదండ్రులు రెక్కలు.. ముక్కలు చేసుకుని ఇద్దరు కొడుకులను ఉన్నత చదువులు చదివించారు. తల్లిదండ్రులు పడిన కష్టానికి గుర్తుగా కుమారులు మంచి ఉద్యోగాలు సాధించి కన్నవారి కళ్లలో ఆనందాన్ని నింపారు. విధులు నిర్వర్తించడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తూ రహదారి ప్రమాదంలో మృత్యువాతపడ్డారు. ఈ హృదయ విదారక సంఘటన హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ శివారులో జరిగింది.

హసన్‌పర్తి ఎస్సై విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన ఇప్పలపల్లి మనోహర్ సంతల్లో పప్రొలు విక్రయిస్తూ, తల్లి శారద కూలీ పని చేస్తూ తన ఇద్దరు కుమారులను చదివించారు. వీరిలో పెద్ద కుమారుడు ఇప్పలపల్లి శివరామకృష్ణ (25) ఇటీవలే రైల్వే శాఖలో టీసీగా కొలువు సంపాదించి సికింద్రాబాద్‌లోని మౌలాలిలో శిక్షణ పొందుతున్నారు. చిన్న కుమారుడు ఇప్పలపల్లి హరికృష్ణ (23) బీఎస్ఎస్ పూర్తి చేసి హైదరాబాద్ ఘట్‌కేసర్‌లోని ఇన్ఫోసిస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించారు. చిన్న కుమారుడు నాలుగు రోజుల కిందట, పెద్ద కుమారుడు ఆదివారం ఇంటికి వచ్చారు. శివరామకృష్ణకు తపాలా శాఖలోనూ ఉద్యోగం రాగా, ఏ ఉద్యోగం చేయాలనే విషయమై చర్చించుకున్నారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన ఇద్దరు అన్నదమ్ములు తిరిగి విధులకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. హసన్‌పర్తి మండలం అనంతసాగర్ శివారుకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం మరోదాన్ని ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు అన్నదమ్ములు శివరామకృష్ణ, హరికృష్ణ ఎగిరి రోడ్డు పక్కన పడ్డారు. ఇద్దరికి తలతో పాటు శరీర భాగాలపై తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించగా ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై పరమేశ్, హసన్‌పర్తి ఎస్సై దేశిని విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు ఆ రోడ్డులో ఉండే సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్‌పర్తి ఎస్సై దేశిని విజయ్‌కుమార్ తెలిపారు.

అమ్మా.. నాన్నకు వెళ్లొస్తామని చెప్పి బయలుదేరిన కుమారులు కొద్దిసేపటికే మృతి చెందారని తెలుసుకుని ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.. వెళ్లొస్తామని చెప్పి ఎటు వెళ్లిపోయారు బిడ్డా.. అంటూ ఆ తల్లి రోదించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది.. ప్రమాదం విషయం తెలిసి తల్లిదండ్రులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గుండెలవిసేలా రోదించారు. మరణోత్తర పరీక్షల అనంతరం మృతదేహాలను గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలను నిర్వహించారు. మృతదేహాలను చూసేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నప్పటి నుంచి కలిసిమెలిసి తిరిగే అన్నదమ్ములు ఒకేసారి మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముగిసిన కాలిగ్రఫీ తరగతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాంనగర్ లో ఉన్న విశాఖ సేవాసదన్ స్కూల్లో కాలిగ్రఫీ తరగతులు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 01/05/2023 నుంచి 20/05/2023 నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తంగి పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కాళవ వి వి వి. సత్యనారాయణ, అడ్వకేట్ పాల్గొని కాలిగ్రఫీ నేర్చుకోవడం వల్ల విద్యార్థుల రాతలో చాలా అద్భుతమైన తేడా కనిపిస్తుందని, ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని స్కూల్ మేనేజ్మెంట్ వారికి సూచించారు. బ్రైనర్ శ్రీవల్లి, కంచర్ల మాట్లాడుతూ ఈ కాలిగ్రఫీ తరగతులకు చుట్టుపక్కల ఉన్న స్కూల్ పిల్లలు వచ్చి రాయడంలో ఉన్న నైపుణ్యాలను చాలా చక్కగా నేర్చుకున్నారని, పిల్లలే కాక వారి తల్లిదండ్రులు కూడా వచ్చి ఎంతో ఆసక్తితో నేర్చుకున్నారని తెలిపారు. ఈ తరగతుల వలన పిల్లల్లో మంచి చేతి వ్రాత నైపుణ్యం మెరుగుపడిందని

తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం కూడా కాలిగ్రఫీ తరగతులు నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఈ కార్యక్రమం పూర్తి చేయడంలో ప్రముఖ పాత్ర వహించారు.

'దిశ' ఎఫెక్ట్.. బాలుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన దిశ చట్టం సత్ఫలితాలనిస్తోంది. ఈ చట్టం ద్వారా మహిళలపై అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో 14 రోజుల్లోనే విచారణ, వెంటనే శిక్ష అమలయ్యేలా అధికారులు సత్వర చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన దిశ చట్టం సత్ఫలితాలనిస్తోంది. ఈ చట్టం ద్వారా మహిళలపై అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో 14 రోజుల్లోనే విచారణ, వెంటనే శిక్ష అమలయ్యేలా అధికారులు సత్వర చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా.. బాలికపై అత్యాచారం కేసులో విశాఖపట్నం పోక్సో కోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. ఏడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పును వెల్లడించింది. అయితే, నిందితుడు మైనర్ కావడంతో ప్రస్తుతం జువెనైల్ హోమ్‌కు తరలించి, 21 ఏళ్లు వచ్చిన తరువాత జైలుకు తరలించాలంటూ ధర్మాసనం అధికారులను ఆదేశించింది. దిశ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది మే 8న అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో ఓ బాలికను సమీపంలో ఉండే ఓ బాలుడు (17).. ఆమెను తన ఇంటికి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తరువాత రోజు కూడా మరోసారి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఆ చిన్నారి మేనత్త గమనించి బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దీంతో బాధితురాలి తల్లి బాలుడిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు బాలుడిపై పోక్సో, దిశా చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు.

పూర్తిస్థాయిలో విచారణ జరిపిన అనకాపల్లి దిశ డీఎస్పీ.. పక్కా ఆధారాలను కోర్టుకు సమర్పించారు. దీంతో నిందితుడైన బాలుడికి విశాఖపట్నం స్పెషల్ సెషన్ జడ్జి 20 సంవత్సరాల శిక్ష విధించారు. దీంతోపాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ జడ్జి తీర్పును వెలువరించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు సాధారణ జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బాలికకు ప్రభుత్వం రూ.లక్ష పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

సిమ్మర్ క్యాంప్ ప్రారంభించిన, కార్పొరేటర్ శ్రీనివాస్

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ ఈ సమ్మర్ క్యాంపు లో లంకెలపాలెం జడ్పీ హైస్కూల్లో టెన్నికాయిట్, ఆగనంపూడి లో కిక్ బాక్సింగ్ మరియు కరాటే శిక్షణ తరగతులను అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. దీనిలో పాల్గొన్న వారందరికీ ఒక బాయిల్డ్ ఎగ్, బిస్కెట్ ప్యాకెట్, మరియు ఎనర్జీ డ్రింక్, అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్

స్పెషలాఫీసర్ సుభాన్ వార్డు వైసిపి ఇన్చార్జ్ మహాలక్ష్మి నాయుడు, గ్రామ పెద్దలు మరియు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు క్రీడా కోచ్ లు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ పోటీల గోడపత్రిక ఆవిష్కరించిన - ఎంపి జీవీఎల్

గాజువాక, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం లాసెన్నే కోలని బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ జీవీఎల్ మాట్లాడుతూ జూన్ నెల 24,25వ తేదీలలో విశాఖ బీచ్ చిల్డ్రన్ పార్కులో సీనియర్ స్త్రీ మరియు పురుషుల కిక్ బాక్సింగ్ పోటీలు జరగనున్నాయని అన్నారు. కేలో ఇండియా పథకం ద్వారా ప్రదాని మోదీ కేంద్రప్రభుత్వం దేశంలో గల క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు,అధ్యక్షులు టెంకి. దుర్గ, టెక్నికల్ అడ్వాన్స్ నారాయణరావు,జాతీయ కోచ్ సతీష్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో ఆడపిల్లలే టాప్

దిల్లీ: అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ - 2022 తుది ఫలితాలు వచ్చేశాయి. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. నారాయణపేట జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు కుమార్తె నూకల ఉమా హారతి మూడో ర్యాంకుతో మెరిశారు. 2022 ఏడాదికి గాను మొత్తం 933 మందిని యూపీఎస్సీ(%భూభాజా%) ఎంపిక చేసింది. ఇందులో జనరల్ కోటాలో 345 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 99, ఓబీసీ నుంచి 263, ఎస్సీ నుంచి 154, ఎస్టీ విభాగం నుంచి 72 మంది ఉన్నారు. పోస్టుల వారీగా చూస్తే ఐఎఎస్ సర్వీసులకు 180 మంది, ఐఫ్ఎస్‌కు 38, ఐపీఎస్‌కు 200 మంది చొప్పున ఎంపికయ్యారు. ఇక సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ - ఎ కేటగిరీలో 473 మంది, గ్రూప్ బి సర్వీసెస్‌లో 131 మంది ఎంపికైనట్లు యూపీఎస్సీ ప్రకటించింది.

తెలంగాణకు చెందిన ఉమా హారతికి మూడో ర్యాంకు

గతేడాది మాదిరిగానే ఈసారి కూడా టాప్ ర్యాంకర్లుగా అమ్మాయిలే సత్తా చాటారు. 2022 సివిల్స్ ఫలితాల్లో తొలి నాలుగు ర్యాంకులనూ అమ్మాయిలే సాధించారు. ఇషితా కిశోర్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకుతో అదరగొట్టగా.. గరిమ లోహియా, ఉమా హారతి ఎస్పీ స్మృతి మిశ్రా వరుసగా రెండు, మూడు, నాలుగు ర్యాంకులతో మెరిశారు. సివిల్స్ ఫలితాల్లో తెలుగు తేజం ఉమా హారతి మెరిశారు. తెలంగాణలోని నారాయణపేట జిల్లా ఎస్పీ కుమార్తె నూకల ఉమా హారతి మూడో ర్యాంకు సాధించడం విశేషం.

తెలుగు విద్యార్థులు సత్తా..

తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు విద్యార్థులు సివిల్స్‌లో సత్తా చాటారు. అలాగే, తిరుపతికి చెందిన జీవీఎస్ పవన్ దత్తా 22 ర్యాంకుతో మెరిశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన శాఖమూరి శ్రీనాయి అశ్రిత్ 40, సాయి ప్రణవ్ 60, అవుల సాయికృష్ణ 94, నిధి పాయ్ (హైదరాబాద్) 110, అనుగు శివమారుతీరెడ్డి 132, రాళ్లపల్లి వసంత్ కుమార్ 157, కమతం మహేశ్‌కుమార్ 200, రావుల జయసింహారెడ్డి 217, విశాఖకు చెందిన సాహిత్య 243, అంకుర్ కుమార్ 257, బొల్లం ఉమామహేశ్వరిరెడ్డి 270, చల్లా కల్యాణి 285, పాలువాయి విష్ణువర్ధన్‌రెడ్డి 292, గ్రంథి సాయికృష్ణ 293, వీరగంధం లక్ష్మి సుజత 311, ఎన్.చేతనా రెడ్డి 346, శృతి యారగట్టి ఎస్ 362, సోనియా కటారియా 376, యప్పలపల్లి సుష్మిత 384, రేవయ్య 410, సీహెచ్ ప్రవణ్‌కుమార్ రెడ్డి 426, బొల్లపల్లి వినూత్న 462, రెడ్డి భార్గవ్ 772, నాగుల కృపాకర్ 866 ర్యాంకులతో సత్తా చాటారు.

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345
8247526179

మహిళల వ్యక్తిగత ఖాతాల్లోకి వై.ఎస్.ఆర్. ఆసరా నిధులు

ఏజయనగరం, మే 23 :మూడో విడత వై.ఎస్.ఆర్.ఆసరా కింద రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.251.30 కోట్ల నిధులు జిల్లాలోని 36,463 మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి పూర్తిస్థాయిలో జమ అయ్యాయి. ఈ నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా స్వయంశక్తి మహిళలు వ్యాపారాలు, ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టి తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకోవాలని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సూచించారు. గుర్ల మండల కేంద్రంలో మంగళవారం మహిళా సంఘాల సభ్యుల ఇళ్లకు వెళ్లి వారి వ్యక్తిగత ఖాతాలకు ఆసరా నిధులు జమ అయ్యింది లేనిదీ తెలునుకొని డిజిటల్ ఎక్సాలెడ్జ్‌మెంట్‌తో వారి ఇంటి నుంచే ధృవీకరించే కార్యక్రమాన్ని జెడ్పీ ఛైర్మన్ డి.ఆర్.డి.ఏ. అధికారులతో కలసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా మహిళలకు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ సందేశాన్ని వారికి అందజేసి సెల్ఫీ దిగారు. 3వ విడతలో గ్రామంలోని 62 సంఘాల్లోని 691 మంది సభ్యులకు కలసి రూ.47.42 లక్షలు జమ అయ్యిందని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి వివరించారు. మూడు విడతల్లో రూ.1.42 కోట్లు జమ అయ్యిందన్నారు.

గత రెండు విడతలుగా ఆర్థిక సహాయం పొందిన మహిళలు ఆ నిధులతో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిందీ జెడ్పీ ఛైర్మన్ మహిళలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ సంబంధిత పనులకోసం, కూరగాయల పెంపకం, డైరీ, చిన్నపాటి వ్యాపారాలు, కిరాణా షాపులు, లాండ్రీ, గొర్రెలు, మేకల పెంపకం, లాండ్రీ, పిండిమిల్లులు వంటి వ్యాపారాలు చేపడుతున్నట్లు మహిళలు వివరించారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థికాభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని పేర్కొంటూ, ప్రభుత్వం అందించిన సహాయాన్ని వినియోగించుకుని తమ స్వగ్రామంలోనే ఆదాయం పెంచే, ఉపాధినిచ్చే కార్యక్రమాలు నిర్వహించుకోవాలని జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో మూడు విడతల్లో ఆసరా కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని 36,463 మహిళాసంఘాలకు చెందిన 3.93 లక్షల మంది సభ్యులకు రూ.754.13 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జెడ్పీ ఛైర్మన్ తెలిపారు. ఈ నిధులను వినియోగించి ఇప్పటికే వేలాది మంది మహిళలు ఉపాధి యూనిట్లను స్థాపించి వ్యాపారాలు చేస్తున్నారని జెడ్పీ ఛైర్మన్ చెప్పారు. డి.ఆర్.డి.ఏ అధ్యర్యంలో ఏరకమైన యూనిట్ల స్థాపన వల్ల ప్రయోజనం పుంటుందో శిక్షణ కూడా ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్. మాజీ ఛైర్మన్ కె.వి.సూర్యనారాయణరావు, ఎంపిపి పాట్నూరు ప్రమీల, సన్యాసినాయుడు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, సర్పంచ్ ఇజ్జరోతు రమణమ్మ, ఎంపిటిసి సతివాడ శాంతమ్మ, డిఆర్‌డిఏ ఏపిడి సావిత్రి, ఎంపిడిఓ కళ్యాణ్, డి.ఎల్.డి.ఏ. ఛైర్మన్ బెల్లాన బంగారు నాయుడు, ఏరియా కోఆర్డినేటర్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

జార్జి క్లబ్ లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ సునీత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జార్జి క్లబ్ లో మంగళవారం జీవీఎంసీ వేసవి వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ శిబిరంను స్థాని కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ జార్జి క్లబ్ క్రీడలకు నిలయంగా మారిందని అన్నారు. నిత్యం క్రీడాకారుల తో ఆవరణ కళకళలాడుతుందని అన్నారు. అధ్యక్షుడు బుద్ధ కాశి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పచ్చే ఏడాది క్లబ్బులో టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడల శిక్షణ శిబిరాన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. కోచ్ ఎంఎన్ఎస్ అప్పారావు మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు వలన యువత పెడ త్రోవ పెట్టకుండా దోహదపడుతుందన్నారు. వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ శిబిరం ఏర్పాటుకు సహకరించిన జానకిరామరాజుకు కార్పొరేటర్ సునీతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, డి పి ఆర్ ఓ వెంకటరమణ, జోనల్ కమిషనర్ వెంకటరమణ, డాక్టర్ గాంధీ, జార్జిక్లబ్

అధ్యక్షులు బుద్ధ కాశి విశ్వేశ్వరరావు, ఈపిడిఓ దొర , క్లబ్బు ఉపాధ్యక్షుడు సర్పంగరావు, సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీరామకృష్ణ, జిమ్ సభ్యులు, యోగ బృందం తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక గాంధీ నగరం హైస్కూల్లో టెన్నికాయిట్ వేసవి శిక్షణ శిబిరాన్ని కార్పొరేటర్ సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జానకిరామరాజు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహం తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులకు పోషకాహారం అందజేస్తున్నట్లు ఈపిడిఓ దొర తెలిపారు.

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి జగన్ రెడ్డి విధానాలే కారణం : ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి జగన్ విధానాలే కారణం అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక గవరపాలెం విద్యుత్ కార్యాలయం వద్ద సత్యనారాయణ అధ్యర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ కోతలు నివారిస్తామని అన్నారు.విద్యుత్ ధరలు తగ్గాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిందే అని అన్నారు. ఆర్ ఇ సి ఎస్ ను మంత్రి గుడివాడ అమర్నాథ్, అతని బినామి భ్రష్టుపట్టించారు అని ఆరోపించారు. ఆర్ఇసిఎస్ పై ప్రభుత్వ స్టాండ్ ఏమిటో మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ళ సురేంద్ర, కొట్ట బాలాజి, బొడ్డేడ జోగి నాయుడు, పాలార పు త్రినాథ్, కర్రి బాబీ,కొణతాల రత్న కుమారి, శెట్టి వెంకట రమణ, అళ్ల రామచంద్ర రావు, మోస నూకరాజు, తలారి కాశి నాయుడు, సంబారి శ్రీనివాసరావు, మళ్ళ లోవ కృష్ణా, దాడి జగన్, పీట్ల రాజు , అకుల నానాజి, మెడిశెట్టి నూకరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేతు విశ్వనాథ రెడ్డి మృతి తెలుగు సాహితీరంగానికి లోటు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ఆచార్య కేతువిశ్వనాథ రెడ్డి మృతి తెలుగు సాహితీ రంగానికి తీరని లోటు అని ప్రముఖ రచయిత, తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. అక్షర సంపన్నుడు, నిరాడంబరుడైన కేతు విశ్వనాథ రెడ్డి తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత అని , అభ్యుదయ రచనలకు చిరునామాగా నిలిచిన మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. 2012 జూలై 1వ తేదీన విజయనగరం ఉపాధ్యాయ భవనంలో హైదరాబాద్‌కు చెందిన కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ప్రధాన కార్యదర్శి మద్దాళి రఘురామ్ అధ్యర్యంలో కొవ్వలి లక్ష్మీనరసింహారావు శతజయంతి ఉత్సవాలలో విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారని, ఈ నేపథ్యంలో 'వెయ్యినవలల కొవ్వలి' అనే పేరుతో తాను రాసిన పుస్తకాన్ని కేతు విశ్వనాథరెడ్డి ఆవిష్కరించారని, అది ఒక మధురమైన జ్ఞాపకమని గురుప్రసాద్ పేర్కొన్నారు. ఆ నాటి కార్యక్రమంలో మధురవచస్వి మానాప్రగడ శేషశాయి, ద్వా నా శాస్త్రి, కొవ్వలి లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారని తెలిపారు.

సి.ఎస్.ఆర్.నిధులతో మౌలిక వసతులు/హాస్టళ్లు, ఆసుపత్రులు, పాఠశాలల్లో సదుపాయాలు

విజయనగరం: జిల్లాలోని పారిశ్రామిక సంస్థలు తమ లాభాల నుంచి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఖర్చుచేసే నిధులతో జిల్లాలో సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులలో మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ ఆదేశించారు. పరిశ్రమలు ఖర్చుచేసే సి.ఎస్.ఆర్.నిధులను ఈ కార్యక్రమాలకే వినియోగించేలా అయా యాజమాన్యాలతో సంప్రదించాలని పరిశ్రమలతో సంబంధాలు నెరపే శాఖల్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని పరిశ్రమలకు సంబంధించిన శాఖల అధికారులతో కలెక్టర్ ఒక సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో అపరేషన్ థియేటర్లు, హాస్టళ్లు, పాఠశాలల్లో మరుగుదొడ్లు ఇతర వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిశ్రమలు తమకు వచ్చే లాభాల నుంచి 2 శాతం నిధులను సి.ఎస్.ఆర్. కింద వినియోగించుకోవలసి వుంటుందని, ఆ నిధులను సమీకరించే లక్ష్యంతో జిల్లా స్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ చెప్పారు. ముఖ్య ప్రణాళిక అధికారి కన్వీనర్‌గా వుండే ఈ కమిటీలో పరిశ్రమల జిల్లా అధికారి, కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారి, ఏపిజిసి జోనల్ మేనేజర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అధికారులు సభ్యులుగా వుంటారు. పాఠశాలలు తెరిచే లోపే వసతులు కల్పించేలా ప్రతి వారం రోజులకు యీ కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

అదేవిధంగా బ్యాంకులు కూడా తమ సి.ఎస్.ఆర్. నిధుల నుంచి ఈ కార్యక్రమాల కోసం నిధులు కేటాయించేలా చూపాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌కు కలెక్టర్ సూచించారు. ఎల్.డి.ఎం.కు కూడా కమిటీలో సభ్యునిగా నియమిస్తున్నట్టు చెప్పారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సుదర్శనం, పరిశ్రమల జిల్లా అధికారి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును ప్రారంభించిన కార్పొరేటర్ వంశీరెడ్డి



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74 వ వార్డు పరిధి మార్వెల్ స్కూల్ ప్రాంగణంలో జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ నెల 22 నుండి జూన్ 4 వ తేదీ వరకు జరిగే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపును 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని జోన్ -6 కమిషనర్ పీ సింహాచలంతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు టీవీలు, సెల్ ఫోన్ లు, వీడియో గేమ్లపై అధికంగా దృష్టిపెట్టడం వల్ల వారికి కంటి సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తడం వంటివి జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి కోసం ఇటువంటి సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ఈ క్యాంపులో విద్యార్థులకు క్రీడలు, యోగ, మెడిటేషన్ వంటివి శిక్షణ ద్వారా నేర్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇ ఎస్ వెంకటరావు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీ హరి, శ్రీనివాసరావు, రమేష్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో నిరసన

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ మరియు ఆర్ఇసిఎస్ కార్యాలయం వద్ద మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసన తెలియజేసి ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో పిపిఏ లను రద్దు చేయాలని బిల్లు పెడితే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రద్దు చేశారు. ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు , ఫిక్స్ చార్జీలు పేరుతో పేద ప్రజల మీద అధిక భారం వేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెరగలేదు. ఇప్పటికే కరెంట్ చార్జీలు 8 సార్లు పెంచారు, విపరీతంగా పెంచేసి ఆ సాకుతో పేద ప్రజలను పథకాలకు అనర్హులను చేస్తున్నారు .కరెంట్ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు, కరెంట్ కోతలు విధిస్తున్నారని అన్నారు. 57 వేల కోట్ల రూపాయల కరెంట్ చార్జీల భారం పేదల మీద వేశారు. కమిషన్లకు కక్కుర్తి పడి స్మార్ట్ మీటర్ల పేరుతో 6 వేల కోట్ల రూపాయల భారం పేద ప్రజలపై వేసి దోపిడీకి తెరలేపారు. కోతలు లేని కరెంట్ ఇవ్వాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి. మోటార్లు కి మీటర్లను వెంటనే ఉపసంహరించుకోవాలి.

ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వివిధ హోదాల్లో ఉన్న తెదేపా అనుబంధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్‌లకు పెరుగుతున్న డిమాండ్.. తపాల కార్యాలయాల్లోనూ సేవలు

పాస్‌పోర్టులకు పెరుగుతున్న డిమాండ్‌ను అధిగమించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ చర్యలు చేపట్టిందని హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి దాసరి బాలయ్య వెల్లడించారు. హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం పరిధిలోని 14 తపాలా కార్యాలయాలు సేవలందిస్తాయని స్పష్టం చేసిన ఆయన ... ఈనెల 20 నుంచి తపాలా సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సిద్దిపేట, ఆదిలాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, భువనగిరి, మంచిర్యాల, కామారెడ్డి, వనపర్తి, మేడ్చల్, వికారాబాద్‌లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు తపాలా కార్యాలయాలు పాస్‌పోర్ట్ సేవలందిస్తాయని బాలయ్య వివరించారు.

ప్రతి బుధవారం సాయంత్రం 4 నుంచి 4.30గంటల మధ్యలో 700 సాధారణ అపాయింట్‌మెంట్లు రిలీజ్ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి రోజు అపాయింట్‌మెంట్‌లలో 10 నుంచి 15శాతం వివిధ కారణాలతో తిరస్కరణకు గురవుతున్నాయన్నారు. ఈ పరిణామం ఇతర దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారిందన్నారు. అపాయింట్‌మెంట్ సమయంలో అవసరమైన పత్రాలు సమర్పించాలని బాలయ్య సూచించారు. అపాయింట్‌మెంట్ల కోసం దరఖాస్తుదారులు వేచి ఉండకుండా సేవలందించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు మెడికల్, ఉద్యోగ, విద్య అవసరాలకు సంబంధించిన పత్రాలు కలిగిన దరఖాస్తులనే పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు.

బెంగళూరును ముంచెత్తిన వర్షం.. వరదల్లో కొట్టుకుపోయిన రూ.2 కోట్ల బంగారం

బెంగళూరు: జటీ రాజధాని బెంగళూరును అకాల వర్షాలు ముంచెత్తాయి. కర్ణాటకలో పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా జన జీవనం అస్తవ్యస్తమైంది. ఈ వరదల వల్ల బెంగళూరులోని ఓ బంగారం దుకాణం తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా వరద నీరు దుకాణంలోకి చేరడంతో బంగారు ఆభరణాలు కొట్టుకునిపోయాయని యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

బెంగళూరులోని మల్లేశ్వర్ ప్రాంతానికి చెందిన నగల దుకాణం వరదనీటిలో చిక్కుకుంది. అక్కడికి దగ్గర్లో జరుగుతున్న నిర్మాణ పనులే ఈ వరదకు కారణమని దుకాణం యజమాని ఆరోపించారు. చెత్తాచెదారం కలిసిన వరదనీరు షాపులోకి ఒక్కసారిగా పొటెత్తడంతో.. అక్కడి సెబ్బంది షటర్లు మూయలేకపోయారని తెలుస్తోంది. 'వెంటనే మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి, సహాయం కోరాం. కానీ మాకు సహాయం చేసేందుకు వారు రాలేదు. ఆ వరదనీటిలో 80 శాతం బంగారం కొట్టుకుపోయింది. దాని మొత్తం విలువ రెండుకోట్ల రూపాయల వరకు ఉంటుంది' అని యజమాని వాపోయారు.

ఈ అకాల వర్షాల కారణంగా కాలువలు పొంగుతున్నాయి. రహదారులనిండా చెత్త పేరుకుపోయింది. దానిని తొలగించలేక మున్సిపల్ సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. చెట్లు కూలిపోయాయని, వరద నీరు నిలిచిపోయిందంటూ సుమారు 600 వరకు ఫిర్యాదులు అందాయి. ఈ వర్షాల కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందారని అధికారులు తెలిపారు. తాజాగా 31 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు.

ఆర్ఆర్ఆర్ నటుడు మృతి.. రాజమౌళి, ఎన్టీఆర్ నివాళులు



హాలీవుడ్ నటుడు రే స్టీవెన్సన్ బుధవారం తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 58 ఏళ్లు. హాలీవుడ్ నటుడే అయినప్పటికీ భారతీయ సినీ అభిమానులకు స్టీవెన్సన్ బాగా పరిచయస్థుడే. ఎందుకంటే రాజమౌళి తీసిన మెగా చిత్రం ఆర్ఆర్ఆర్ లో బ్రిటిష్ గవర్నర్ గా స్కాట్ స్టీవెన్సన్ నటించారు. ఈ విషయం తెలిసిన వెంటనే దర్శకుడు రాజమౌళి షాక్ కు గురయ్యారు. స్టీవెన్సన్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ ట్వీట్ చేశారు. ఆర్ఆర్ఆర్ సినిమా షూటింగ్ సమయంలో స్టీవెన్సన్ తో కలసి ఉన్న ఫొటోను పంచుకున్నారు.

"షాకింగ్.. ఈ వార్తను నేను నమ్మలేకున్నాను. షూటింగ్ సెట్స్ లో రే ఎంతో ఎనర్జీని, చైతన్యాన్ని తీసుకొచ్చేవాడు. ఆయనతో కలసి పనిచేయడం ఎంతో సంతోషంగా ఉండేది. ఆయన కుటుంబం కోసం నేను ప్రార్థిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి" అంటూ రాజమౌళి ట్వీట్ చేశారు. ఆర్ఆర్ఆర్ టీమ్ సైతం స్టీవెన్సన్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ ఓ పోస్ట్ పెట్టింది. ఆయనతో కలసి ఓ సాహస దృశ్యం చిత్రీకరణ చేస్తున్న ఫొటోను షేర్ చేసింది. "ఈ కష్టమైన దృశ్యాన్ని స్టీవెన్సన్ తో చిత్రీకరిస్తున్న సమయంలో ఆయన వయసు 56 ఏళ్లు. అయినా, దీన్ని చేసేందుకు ఆయన ఏ మాత్రం సంకోచించలేదు. సెట్స్ లో మీరున్నందుకు ఎప్పటికీ సంతోషిస్తాం. చాలా త్వరగా మమ్మల్ని వీడి వెళ్లారు" అని ట్వీట్ చేసింది.

ఇక ఆర్ఆర్ఆర్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ సైతం స్పందించారు. "రే స్టీవెన్సన్ మరణ వార్త షాక్ కు గురిచేస్తోంది. చాలా త్వరగా వెళ్లిపోయారు. ఆయనతో కలసి నటించడం గొప్ప అనుభవం. ఆయన ఆత్మకు శాంతి కలగాలి. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబం కోసం నా ప్రార్థనలు" అని జూనియన్ ఎన్టీఆర్ ట్వీట్ లో పేర్కొన్నారు. హాలీవుడ్ ప్రముఖులు ఎందరో స్టీవెన్సన్ మరణవార్తతో దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయన మృతి పట్ల నివాళి తెలిపారు.

రూ.10,461 కోట్ల నిధులు మంజూరు చేసిన కేంద్రం



నిధులు సరిపోక అల్లాడుతున్న ఏపీ ప్రభుత్వానికి కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. 2014-15 నాటి రెవెన్యూ లోటు భర్తీకి ప్రత్యేక సాధారణ ఆర్థిక సాయం కింద రూ.10,460.87 కోట్లను ఇస్తున్నట్టు ప్రకటించింది. ఈ నెల 19న కేంద్ర ఆర్థిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహేంద్ర చందేలియా ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీకి విడతల వారీగా నిధులను విడుదల చేస్తూ వచ్చిన కేంద్రం తొలిసారిగా ఇన్ని నిధులను ఏకమొత్తంలో విడుదల చేసింది. ఎన్నికల ఏడాదిలో ఈ మొత్తాన్ని విడుదల చేయడం విశేషం.

2014లో రాష్ట్ర విభజన తరువాత రెవెన్యూలోటు భర్తీ కోసం అప్పట్లో ఏపీ ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో కొంత మొత్తాన్ని విడుదల చేసిన కేంద్రం మిగిలిన సొమ్ముకు కొర్రీలు వేసింది. వాస్తవానికి విభజన తేదీ నుంచి 14వ ఆర్థిక సంఘం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించే మధ్య కాలంలో 2014-15 కాలానికి రిసోర్సెస్ గ్యాప్‌కు సంబంధించి కేంద్ర బడ్జెట్‌లో పరిహారం చెల్లించాలి. దీంతో, 2014-15 కాలానికి రాష్ట్రంలో రెవెన్యూలోటును రూ.16,078 కోట్లుగా తేల్చారు.

ఈ క్రమంలో కేంద్రం 2014లో తొలి విడతగా రూ.2303 కోట్లు విడుదల చేసింది. ఆ తరువాత 2015లో మరో రూ. 500 కోట్లు, 2016లో రూ.1176.50 కోట్లు వెరసి మొత్తం రూ.3979.50 కోట్లు ఇచ్చింది. మిగతా మొత్తాన్ని 2016లో విడుదల చేస్తామని చెప్పిన కేంద్రం, ఇంకా రూ.139.39 కోట్లు మాత్రమే ఇవ్వాలని ఆ తరువాత వెల్లడించింది. మిగిలిన మొత్తాన్ని కొత్త పథకాల కోసం ఖర్చు చేశామని 2017 మేలో అప్పటి ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

2018లో ఈ విషయమై కేంద్రంతో రాష్ట్ర అధికారులు చర్చలు జరిపారు. కాగ్ ధ్రువీకరణ ఆధారంగా రెవెన్యూ లోటును రూ. 16,078 కోట్లుగా పరిగణించాలన్నారు. 2014-15 నాటికి బిల్లులు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కానీ, అప్పట్లో కేంద్రం ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్రం ప్రభుత్వం పలు దఫాలుగా వినతిపత్రాలు సమర్పించినా స్పందన కరవైంది.

అయితే, ఈ ఏడాది మార్చిలో కేంద్రం రెవెన్యూ లోటుకు సంబంధించి రాష్ట్రం కోరిన మొత్తాలకు కోరింది. 2014-15, అంతకుముందు కాలానికి సంబంధించి ఏయే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి? వాటిల్లో చెల్లించాల్సిన బిల్లులు ఏవి? తదితర వివరాలతో ఆధారాలతో సహా పంపాలని కోరింది. ఆ తరువాత ప్రత్యేక సాధారణ ఆర్థిక సాయం కింద సుమారు రూ.10,461 కోట్లను విడుదల చేస్తున్నట్టు తాజాగా ప్రకటించింది.

యూట్యూబ్ వీడియోలకు లైకులు కాట్టి రూ.19 లక్షలు పోగొట్టుకుంది!

ఇంటి దగ్గరే ఉంటూ.. వర్క్ ఫ్రమ్ హోం చేసుకుంటూ భారీగా సంపాదించుకునే అవకాశం ఉందంటూ కేటుగాళ్లు ప్రజలకు టోకరా వేస్తున్నారు. ఇలాగే తమ యూట్యూబ్ వీడియోలకు లైకులు కొడితే డబ్బులు ఇస్తామని ఆశపెట్టిన మోసగాళ్ల బారిన పడిన ఓ మహిళా సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఏకంగా రూ.19 లక్షలు నష్టపోయింది. దీంతో లబోదిబోమన్న యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన విజయవాడ నగరంలో కలకలం సృష్టించింది.

వివరాల్లోకెళ్తే.. విజయవాడ నగరానికి చెందిన ఓ యువతి ఒక కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఒక రోజు ఆమె మొబైల్ కు మెసేజ్ వచ్చింది. పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ అధికంగా డబ్బులు సంపాదించవచ్చని ఆ మేసేజులో ఉంది. వివరాలకు సంప్రదించండి అంటూ ఫోన్ నెంబరును కూడా అందులో ఇచ్చారు.

దీంతో అధిక డబ్బులు వస్తాయని.. ఆశపడ్డ ఆ యువతి ఆ నెంబరుకు ఫోన్ చేసింది. యూట్యూబ్లో తమ వీడియోలను లైక్ చేస్తే దానికి అన్నింటికి లెక్కగట్టి డబ్బులు మీ బ్యాంకు ఖాతాలోనే జమ చేస్తామని యువతిని నమ్మించారు. దీంతో యువతి వారిని పూర్తిగా నమ్మింది. వారు చెప్పిన అన్ని నిబంధనలకు అంగీకరించింది. తన బ్యాంకు ఖాతా వివరాలను వారికి తెలిపింది.

ఇక ఆ తర్వాత నుంచి నిందితులు చెప్పినట్టు మూడు వీడియోలు లైక్ చేసినందుకు ఆమె ఖాతాలో రూ.150 జమ చేశారు. మరో ఆరు వీడియోలను లైక్ చేస్తే.. రూ. 300 ఖాతాలో వేశారు. దీంతో యువతికి బాగా నమ్మకం కుదిరింది. ఈ క్రమంలో తామిచ్చే ప్రీపెయిడ్ టాస్కులు పూర్తి చేస్తే ఉద్యోగం కూడా పర్మినెంట్ అవుతుందని మోసగాళ్లు ఆమెను నమ్మించారు.

అయితే ముందు పెట్టుబడి పెట్టాలని.. దానికి లాభం కలిపి ఇస్తామని యువతికి చెప్పారు. ఇందులో భాగంగా తొలుత.. యువతి రూ.వెయ్యి వెల్లిస్తే తిరిగి రూ.1600 ఆమె ఖాతాకు వచ్చాయి. ఇలా ఆమె విడతల వారీగా రూ.19 లక్షలు నిందితుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది.

అయితే ఆమె పెట్టిన పెట్టుబడికి సరిపోయే లాభం వచ్చిందని చూపినా.. ఆ డబ్బును డ్రా చేసుకునే అవకాశం నిందితులు ఆమెకు కల్పించలేదు. ఆ డబ్బును డ్రా చేసుకోవాలంటే మరో రూ.1295000 కట్టాలని తేల్చిచెప్పారు. లేకపోతే ఆ డబ్బు తిరిగి రాదని చావు కబురు చల్లగా చెప్పారు. దీంతో యువతి తాను మోసపోయానని తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఒకే వేదికపై ముగ్గురు ప్రత్యర్థులు

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఎవరూ ఉండరని సామెత. ఇందుకు తగ్గట్టే నెల్లూరు జిల్లా రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకే నియోజకవర్గానికి చెందిన ముగ్గురు ప్రత్యర్థులు ఒక్కటయ్యారు. వీరు ముగ్గురూ వేర్వేరు పార్టీలకు చెందినవారు కావడం విశేషం.

నెల్లూరు జిల్లా ఉదయగిరి నుంచి 1994 1999లో ఇండిపెండెంట్ గా ఒకసారి టీడీపీ తరఫున మరోసారి కంభం విజయరామిరెడ్డి విజయం సాధించారు. ఇక 2004 2009 2012 2019లో కాంగ్రెస్ పార్టీ తరఫున వైసీపీ తరఫున మేకపాటి చంద్రశేఖరరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ మధ్యలో అంటే 2014లో టీడీపీ తరఫున బొల్లినేని రామారావు ఎమ్మెల్యేగా గెలిచారు.

ఇలా వేర్వేరు పార్టీల్లో ఉండి.. ఎన్నికల్లో ప్రత్యర్థులుగా తలపడిన కంభం విజయరామిరెడ్డి మేకపాటి చంద్రశేఖరరెడ్డి బొల్లినేని రామారావు ఇప్పుడు ఒక్కటయ్యారు. ముగ్గురు నేతలు అహ్మదాబాద్ వాతావరణంలో కలిశారు. ఒకప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితుల మధ్య శత్రువులుగా ఎన్నికల్లో తలపడ్డ ఈ నేతలు ఇప్పుడు చేయిచేయి కలిపారు.

ప్రత్యర్థులైన ఈ ముగ్గురు నేతలు ఒక్కటవ్వడంతో స్థానికులు సైతం ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేశారని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డిని వైసీపీ అధిష్ఠానం పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి నుంచి టీడీపీ తరఫున పోటీకి మేకపాటి చంద్రశేఖరరెడ్డి సిద్ధమవుతున్నారు. కాగా 2014 ఎన్నికల్లో గెలిచిన బొల్లినేని రామారావు ఉదయగిరి టీడీపీ ఇంచార్జిగా ఉన్నారు.

ఈ నేపథ్యంలో ఉదయగిరి మండల పరిధి గానుగపెంటపల్లి గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో పాల్గొనేందుకు ఈ ముగ్గురు నేతలు వచ్చారు. ఈ సందర్భంగా ఒకరొకరు ఆప్యాయంగా పలకరించుకున్న ఈ ముగ్గురు నేతలు పక్కపక్కనే కూర్చున్నారు.

ఏఎంసీ మాజీ ఛైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి నివాసంలో ఒకేచోట కూర్చుని మాట్లాడుకుంటూ కనిపించారు. వారితో పాటు దివంగత మాజీ ఎమ్మెల్యే పాన్సెట్టాయిన చెంచు రామయ్య తనయుడు జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ కూడా జత కలిశారు. నాటి ప్రత్యర్థులు నేడు మిత్రులుగా ఒకేచోట కనిపించటంతో ఇది కదా.. రాజకీయమంటే అని ఉదయగిరిలో పలువురు ఆసక్తిగా చర్చించుకున్నారు.

మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని జూన్ 1వ తేదీ వరకు స్థానిక కోర్టు పొడిగించింది. ఈ సందర్భంగా జైలు అధికారులకు కోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. సిసోడియాకు జైల్లో ఒక కుర్చీని, టేబుల్ ని, పుస్తకాలను సమకూర్చాలని ఆదేశించింది.

మరోవైపు కోర్టు హాలు బయటకు వస్తున్న సమయంలో మీడియాతో సిసోడియా మాట్లాడుతూ... ప్రధాని మోదీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని విమర్శించారు. మోదీలో అహంకారం పెరిగిపోయిందని అన్నారు. 2021 నవంబర్ 17న ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం కొత్త లిక్కర్ పాలసీని తీసుకొచ్చింది. అయితే, అవినీతి ఆరోపణల నేపథ్యంలో 2022 సెప్టెంబర్ లో ఆ పాలసీని రద్దు చేసింది. లిక్కర్ స్కామ్ లో సీబీఐ, ఈడీ రెండూ సిసోడియాను నిందితుడిగా చేర్చాయి.

మతం అంటే ఇదీ.. కొత్త నిర్వచనం ఇచ్చిన యోగీ ఆదిత్యనాథ్



యూపీలో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిపై మరింత ఫోకస్ పెట్టిన సీఎం యోగీ ఆదిత్యనాథ్.. అదే సమయంలో ఆధ్యాత్మికంగానూ చాలా యాక్టివ్ గా కనిపిస్తున్నారు.

ఇదే క్రమంలో అభివృద్ధి, సమాజానికి మతంతో ఎలాంటి లింక్ ఉందో చెప్పేందుకు ఆయన తాజాగా ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో యోగి.. మతానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. మతంతో పాటు సనాతన ధర్మం గొప్పతనాన్ని యూపీ సీఎం గుర్తుచేశారు.

యూపీలోని మహారాజ్ గంజ్ లోని చౌకీ బజార్ లో ఉన్న గురు గోరఖ్ నాథ్ ఆలయంలో ఓ కార్యక్రమానికి హాజరైన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మతంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అసలైన మతం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పౌర బాధ్యతలను నిర్వర్తిస్తుందని యోగి వెల్లడించారు. మనమంతా మన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే భారత్ ప్రపంచంలోనే గొప్ప శక్తిగా ఎదుగుతుందని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

భారత్ లో సనాతన ధర్మం, మతం గురించి కూడా యోగి ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. భారత్ లో సనాతన ధర్మం మానవత్వం గురించి చెబుతోందన్నారు. భారత్ లో ఎన్నో మతాలు వచ్చాయి, పోయాయని, కానీ సనాతన ధర్మం మాత్రం అలాగే నిలిచి ఉందని యోగి గుర్తుచేశారు. మతం అంటే కేవలం పూజలు చేస్తే సరిపోదని, పౌర విధులు నిర్వర్తించినప్పుడే అసలు మతం అవుతుందన్నారు.

మహారాజ్ గంజ్ లో టీజేపీ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి పనులకు కూడా ఏటిని యోగి లింక్ చేశారు. ప్రభుత్వం మహారాజ్ గంజ్ లో చేపడుతున్న అభివృద్ధి పనుల్ని కాపాడుకున్నప్పుడే మతాన్ని కూడా కాపాడుకున్నట్టు అవుతుందని యోగి గుర్తుచేశారు. ప్రభుత్వం తమ జేబులో నుంచి సంక్షేమానికి నిధులు ఇవ్వదని, ప్రజలు కడుతున్న పన్నులతోనే అన్ని పథకాలు అమలు చేస్తున్నట్టు యోగి తెలిపారు.

పెరిగిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి.. తెదేపా

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా నిర్వహించిన ధర్నాలో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని రైతులకు ఇటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా ఇవ్వాలని పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని నక్కపల్లి మండలంలోని రైతులు తెదేపా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ ప్రభుత్వము ప్రతి విషయం లను విఫలమైందని ప్రచార ఆర్భాటాలు తప్ప చేసిందేమీ లేదని మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు మాజీ జెడ్పిటిసి సభ్యులు నూకరాజు మాజీ వైస్ ఎంపీపీ రమణ గోపల చిన్న తాతారావు, అకిడి సత్యనారాయణ పల్లా రాంబాబు, నాగరాజు, నానేపల్లి రాఘవ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నగర్‌లో జి-20 సన్నాహక సదస్సు రెండోరోజు ప్రారంభం

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లో రాజధాని శ్రీనగర్‌లో జి-20 సన్నాహక సదస్సు రెండో రోజు ప్రారంభమైంది. టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి.షేర్ ఈ కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ సమావేశాలు జరుగుతున్నాయి. రాష్ట్ర పారిశ్రామికంగా, పర్యాటక పరంగా మరింత ముందుకు వెళ్లడంలో జి-20 సన్నాహక సదస్సులు దోహదపడుతున్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఇక రెండో రోజున అతిథులు పలు అంశాలపై మాట్లాడతారు. అనంతరం వీరందరినీ పలు పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం జరుగుతుంది.ఇందులో నిషాత్ గార్డెన్, చష్మా షాహి, పరి మహల్, కశ్మీర్ ఆర్ట్స్ ఎంపోరియం పోలో వ్యూ మార్కెట్‌లు ఉన్నాయి. అనంతరం వీరికి పసందైన విందును ఏర్పాటు చేస్తారు.ఇక శ్రీనగర్‌లో జరుగుతున్న జి-20 సన్నాహక సదస్సు అంతర్జాతీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులు చాలా మెరుగయ్యాయని ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి భారత్ చాటుతోంది.

తొలి రోజు సమావేశం చైనా, పాకిస్తాన్ దేశాలు లేకుండానే సాగాయి. ఈ రెండు దేశాలు సమావేశాన్ని బహిష్కరించాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో న్యూఢిల్లీలో జి-20 సదస్సు నిర్వహణకు ముందు పలు అంశాలపై సన్నాహక సదస్సులు భారత్‌లోని పలు నగరాల్లో నిర్వహిస్తున్నారు. ఈ సన్నాహక సదస్సుకు జి-20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతూ వారి అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

సోమవారం రోజున శ్రీనగర్‌కు చేరుకున్న అతిథులకు నగరం ఘనస్వాగతం పలికింది. రహదారులకు ఇరువైపులా నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చి దిద్దారు.జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత శ్రీనగర్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం జి-20 సమావేశం కావడం విశేషం. దీంతో శ్రీనగర్‌లో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. చీమ చిటుక్కుమన్న తెలిసేలా నిఘా వ్యవస్థను పటిష్టం చేశారు.

తొలిరోజు మాట్లాడిన అతిథులు సినిమా షూటింగులకు కశ్మీర్ కంటే అనువైన ప్రాంతం మరొకటి లేదని కొనియాడారు.పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందని పక్కలు చెప్పారు. ప్రపంచంలో సినిమాలు షూట్ చేయాలంటే చాలా ప్రాంతాలున్నాయి కానీ ఒక రొమాంటిక్ సీన్ షూట్ చేయాలంటే అందుకు కశ్మీర్ మాత్రమే బాగుంటుందని చెప్పారు అమితాబ్ కాంత్.

'అదే డీసీపీ అసలు ఉద్దేశం.. అందుకే డింపుల్‌పై తప్పుడు కేసు'

రామబాణం ఫేం డింపుల్ హయాతి, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే వివాదం సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. హీరోయిన్ డింపుల్ హయాతిపై కావాలనే తప్పుడు కేసు పెట్టారని డింపుల్ తరపు న్యాయవాది పాల్ సత్యనారాయణ ఆరోపించారు. డింపుల్‌తో డీసీపీ చాలాసార్లు ర్యాష్‌గా మాట్లాడారని అన్నారు. అంతే కాకుండా డింపుల్ కారు పార్కింగ్ ప్లేస్‌లో కోన్స్ పెట్టారని రోడ్డు మీద సిమెంట్ బ్రిక్స్ ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లోకి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని తాము రెండు నెలలుగా అడుగుతున్నామని తెలిపారు. ఈ విషయంలో తాము లీగల్‌గానే పోరాటం చేస్తామని వెల్లడించారు.

డింపుల్ తరపు న్యాయవాది పాల్ సత్యనారాయణ మాట్లాడుతూ..'డింపుల్‌పై కావాలనే తప్పుడు కేసు పెట్టారు. డింపుల్‌తో డీసీపీ చాలాసార్లు రాష్ట్రగా మాట్లాడారు. డింపుల్ పార్కింగ్ ప్లేస్‌లో కోన్స్ పెట్టారు. డింపుల్ ఒక సెలబ్రిటీ. చాలాసార్లు చెప్పినా వినకపోవడంతో అసహనంతో కోన్స్‌ను కాలుతో తన్నారు. డీసీపీపై డింపుల్ కేసు పెడతాను అని బెదిరించడంతో.. తిరిగి డింపుల్‌పైనే కేసు పెట్టారు. ఆమెను వేధించాలనేదే డీసీపీ ఉద్దేశం. క్వార్టర్స్‌లో ఉండకుండా డీసీపీ ఇక్కడ ఎందుకు ఉన్నారు.' అంటూ ఆరోపించారు.

లీగల్‌గానే ఫైట్ చేస్తాం: సత్యనారాయణ

న్యాయవాది మాట్లాడుతూ.. 'సిమెంట్ బ్రిక్స్ తేవాలి అంటే.. చిన్న క్రేన్‌తో తేవాలి. ఒక ప్రైవేట్ అపార్ట్మెంట్‌లో వాటిని ఎలా తెస్తారో ముందు చెప్పాలి. ప్రభుత్వ ప్రాపర్టీని మిస్ యూజ్ చేస్తున్నారు. ఒక డీసీపీ స్థాయి వ్యక్తి ఒక అమ్మాయిలో ఎలా ప్రవర్తించాలో తెలియదా?. అమ్మాయి మీదకి వెళ్లి మాట్లాడతారా? ఒక సెలబ్రిటీగా.. అందులోనూ పోలీస్ ఆఫీసర్‌పై కేసు పెట్టేందుకు వెనుకాడింది. కానీ జీఎస్ తన డ్రైవర్‌తో కేసు పెట్టించారు. డింపుల్ కూడా ఫిర్యాదు చేసింది.. కానీ తీసుకోలేదు. 4 గంటలు పీఎస్‌లో కూర్చోపెట్టారు. ఈ కేసులో మేము లీగల్‌గానే ఫైట్ చేస్తాం.' అని అన్నారు.

మహానాడు సభను విజయవంతం చెయ్యాలి

రాజవోర, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అభిమానులు భారీగా తరలి రావాలి అంటూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాండా జగన్నాథం మంగళవారం పిలుపునిచ్చారు.

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మే 28 న తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ,తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో ఈ నెల 27,28 తేదీలలో జరిగే మహానాడు సభను విజయవంతం చెయ్యాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్ పిలుపునిచ్చారు. టీడీపీ ముఖ్య నాయకులు భీమిలి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి. రాష్ట్ర కార్యదర్శి నజీర్. గారుఆధ్వర్యంలో మంగళవారం రాజమండ్రి లో జరిగిన ముఖ్య సమావేశం లో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజమండ్రి లో జరిగే ఈ మహానాడు కి రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు, మహిళలు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, యువకులు పాల్గొని విజయవంతం చెయ్యాలని సూచించారు.ఈ సమావేశానికి 87 వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, విశాఖ జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ప్రగడ దానయ్య,రమణమూర్తి, రాష్ట్ర టీడీపీనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఎల్. వి ప్రసాద్ ఆసుపత్రి లో రన్ టీ షర్ట్ ఆవిష్కరణ

అరిలోవ, (విశాఖ సమాచారమ్): హనుమంతవాక ఎల్ వి ప్రసాద్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 28న ఆదివారం ఉదయం 5.30 నుంచి ఆర్కే బీచ్ కాళికామాత ఆలయం వద్ద నిర్వహించు రన్ ను కిలోమీటర్ల కేటగిరిలో నిర్వహిస్తున్నామని పిల్లల్లో వచ్చే రిటో నా బ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ వ్యాధి పట్ల అందరికీ అవగాహన కల్పించడం ఈ యొక్క ప్రధాన లక్ష్యమని హనుమంతవాక ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ జ ఎం ఆర్ వరలక్ష్మి క్యాంపస్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి మూడు సంవత్సరాల్లోపు పిల్లల్లో ఎక్కువగా ప్రభావం చూపుతుందని అన్నారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స అందించగలిగినే పిల్లలు జీవితాన్ని కంటిని కాపాడవచ్చు అని వివరించారు. ఈ చికిత్స చాలా వేయంతో కూడుకొని ఉండటం వలన అవసరమైన పిల్లలకు ఉచితంగా చికిత్సను అందించుటకు నిధులు సేకరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విటదాస్ రన్ టీ షర్ట్ జాతీయ రోలర్ హాకీ ఛాంపియన్స్ గాది రాజు కీర్తి. గాది రాజు అజయ్ కుమార్ వర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ బాపారావు, డాక్టర్. బాలకృష్ణ రాయ్ వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఎల్ వి ప్రసాద్ ఐ యూనిట్ విశాఖపట్నం సభ్యులు క్యాంపస్ హెడ్ డాక్టర్. భవిక్ ఉత్తమ్, డాక్టర్ నేహ, అకులర్ అంకాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు. ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ 1987 లో స్థాపించబడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో అంధత్వ నివారణకు నిరంతరం కృషి చేస్తున్న సమగ్ర ఆరోగ్య సంస్థ అని పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రిజిస్ట్రార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో జరుగుతున్న పరీక్షలను రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మంగళవారం పరిశీలించారు. విభాగంలో జరుగుతున్న ఎంబిఎ రెండవ సెమిస్టర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పటిష్టంగా నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య జాలాది రవి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య శిబిరం

రావికమతం, (విశాఖ సమాచారమ్): ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ దాసరి సూర్యకుమారి పరహలు అన్నారు. మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో సుమారు 60 మంది రోగులకు రావికమతం ఏ హెచ్ సి వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నెలకు ఒక మారు మన గ్రామంలో ఏర్పాటు చేసే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రజలకు మంచి ఫలితాలను అందిస్తుందన్నారు. గ్రామంలో బిపి, షుగరు, గర్భిణీ స్త్రీలు ,బాలింతలు, జ్వర పీడితులు ,తోపాటు పలు రకాల అనారోగ్యంతో బాధపడుతున్న రోగులందరికీ మన గ్రామంలోనే వైద్య శిబిరం ద్వారా వైద్యం అందించడం ఎంతో ఆనందదాయకమన్నారు. అదేవిధంగా మంచం మీద నుంచి కదిలి బయటికి రాలేని రోగులను కూడా అటువంటి వారి ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న రోగి పరిస్థితిలను అడిగి తెలుసుకొని వారికి కూడా ఉచిత వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగని విధంగా మన రాష్ట్రంలో ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యం ప్రవేశ పెట్టడం మనందరి అదృష్టమని ఆయన తెలిపారు. దీనివలన అనేకమంది పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ఉచితంగా ఈ 104 వెహికల్ ద్వారా అందిస్తున్న మందులను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వారిని ప్రైవేటు హాస్పిటల్కు తీసుకువెళ్లి వైద్యం చేయించుకోవాలంటే లక్షలలాది రూపాయలు ఖర్చు చేయవలసిన పరిస్థితి గతంలో ఉండేదన్నారు. కానీ ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ,అలాగే ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలోనూ ఆరోగ్యశ్రీ పేరుతో ఉచిత వైద్యాన్ని అందించి అనేక మంది పేద ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన కొనియాడారు .ఈరోజు ఆరోగ్యశ్రీ , 108, 104 ,లాంటి పథకాలు లేకుంటే అనేకమంది ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోయే వన్నారు. ఈ పథకాల ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడడం తో పాటు అప్పులు బాధనుండి, వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లకుండా మనకు ఉన్న ఆస్తులను అమ్ముకోకుండా ఉచితంగా ప్రభుత్వం వైద్యం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, ఏఎన్ఎం వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశ రాము, నూక రత్నం, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాఖ సమాచారమ్

తెలుగు దినపత్రికకు దగుగ తెలిసిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

Lawsons bay colony New/old flats for sale

NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.

Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing, Lift car parking generator available, 5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

FLAT for SALE

MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old, Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

We undertake construction works of Individual houses, Group houses, Apartments and all types of civil works.If any one required please contact me
Osr sastry
Sri sitarama constructions
Ph:9293169255

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA

SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.

10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

Wanted Independent House

Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers

WANTED DISTRIBUTERS

Fitearly

A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.

IQ Up-HG

A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.

IQ Up-HB

An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.

These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.

* Marketing and Business promotion Support is offered for Distributors. Minimum Investment :

Rs. 25,000/- Only

Atractive profits and lagre Sales assured.

Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.